# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.15-09-2017 శుక్రవారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 05-09-2017.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/155- ది.09-08-2017న బుధవారంనాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/156 - విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/157- స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.235, ది.03-08-2017 చదవటమైనది.

**సర్కిల్-I ఏరియాలోని ఘంటసాల వెంకటేశ్వర రావు కమర్షియల్ కాంప్లెక్సు, భవానిపురం యం.సి. షాపింగ్ కాంప్లెక్సు, రాజీవ్‌గాంధీ యం.సి.వి. హోల్‌సేల్ వెజిటబుల్ మార్కెట్, కాళేశ్వరరావు యం.సి. జనరల్ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్సు, కాకరపర్తి భావన్నారాయణ కమర్షియల్ కాంప్లెక్సు, గాంధిజీ మిని క్లాత్ మార్కెట్, రాంగోపాల్ సత్రం స్టాల్స్, హనుమంతరాయ ఫిష్ మార్కెట్, న్యూ కాళేశ్వరరావు జనరల్ మార్కెట్** నందలి జాబితాలో చూపిన విధముగా షాపుల లీజుకాలములు పూర్తి అయినందున సదరు షాపుల ప్రస్తుతము ఉన్న నెలసరి అద్దెపై 3 సంవత్సరముల కాలమునకు 33 1/3% పెంపుదల చేసి లీజుకాలము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది (షాపుల వారి జాబితా జతపరచడమైనది).

సదరు విషయమై స్థాయీ సంఘము వారి ముందు ఉంచగా తీర్మానము నెం.460 ది.08-02-2017 ద్వారా స్థాయీ సంఘము వారు "రికార్డులు పరిశీలనార్థము వాయిదా వేయడమైనది".

తదుపరి, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.519, ది.10-03-2017 నందు "ఒరిజినల్ లీజుదారులను గుర్తించి షాపులలో ఉన్న సబ్ లీజుదారులపై చర్యలు తీసుకొనవలసినదిగాను, అలాగే ఒరిజినల్ లీజుదారుల నుండి కమీషనరు గారి పేరుతో లీజు ఎక్స్‌టెన్షన్ కొరకు అర్జీలు సేకరించవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది".

పైన తెలిపిన తీర్మానము ప్రకారము లీజుదారులందరికి నోటీసులు జారీచేసి, వారి నుండి అర్జీలను స్వీకరించి మరియు సబ్ లీజుదారుల వివరములు తెలియజేయడమైనది. తదుపరి స్థాయీ సంఘము వారు ముందు ఉంచగా, స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.31 ది.06-04-2017 ద్వారా ఈ క్రింద తెలియజేయబడిన ప్రకారము తీర్మానము ఆమోదించినారు.

1) లీజు రెన్యూవల్ చేయుటకుగాను లీజుదారుడు ముందుగా కార్పోరేషన్‌తో రిజిష్టరు అగ్రిమెంటు 45 రోజులలో చేసుకొనవలయును. లేని యెడల

కార్పొరేషన్ నిబంధనల ప్రకారము చట్టరీత్యా చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

2) గుర్తించబడిన సబ్ లీజుదారుల అర్జీలను పరిశీలనార్థము స్వీకరించవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించుచూ తీర్మానించడమైనది".

సదరు విషయమై, పైన తెలిపిన సర్కిల్-I పరిధిలో గల కాంప్లెక్సుల (జాబితా ప్రకారము) నందు 138 షాపుల లీజుదారులకుగాను 94 మంది లీజు రెన్యువల్ అగ్రిమెంటు రిజిష్ట్రేషన్ కొరకు మరియు 8 మంది పేరు మార్పు కొరకు సుముఖత (Consent) అర్జీలను యిచ్చియున్నారు. మరియు పైన తెలిపిన కాంప్లెక్సులలోని 40 మంది యితర లీజుదారులు (ప్రస్తుతము లీజు రెన్యువల్స్ జాబితాలో లేనివారు) Consents యిచ్చియున్నారు (స్టేట్‌మెంట్ జతచేయడమైనది).

ఇందుపై, లీజు అగ్రిమెంట్లు రిజిష్టరు చేయుటకు ముందుగా లీజు ఉత్తర్వులు మంజూరు చేసియుండవలయునని మరియు ప్రస్తుతము అమలులో ఉన్న లీజుకాలమునకు ఉత్తర్వులు నందు పేర్కొనబడిన పెంచిన అద్దెపై స్టాంప్ డ్యూటీ, యితర ఛార్జీలు లెక్కించవలసియున్నదని రిజిష్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు తెలియజేసినారు మరియు విడివిడిగా ఒక్కొక్క లీజుదారునకు రిజిష్ట్రేషన్ చేయవలసియున్నందున రోజుకు సుమారు 10 మంది లీజుదారుల యొక్క లీజు అగ్రిమెంట్లను మాత్రమే రిజిష్ట్రేషన్ చేయుటకు వీలుపడునని తెలియజేసినారు.

స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.235, ది.03-08-2017 ద్వారా "కార్పొరేషన్‌కు ఆదాయవనరులకు సంబంధించిన అంశము కనుక కౌన్సిల్‌లో గౌరవ సభ్యులందరి అభిప్రాయము మేరకు నిర్ణయము తీసుకొనుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది".

కావున, జాబితాలో చూపబడిన షాపుల లీజులు ప్రతి మూడు సంవత్సరములకు ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంచి రెన్యువల్ చేయవలసినదిగాను, తదుపరి లీజుదారులు తమ సొంత ఖర్చులతో లీజు అగ్రిమెంటు రిజిష్ట్రేషన్ చేసుకొనుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగాను మరియు సబ్ లీజుదారులు పేరు మార్పు కొరకు దాఖలు చేసిన అర్జీలపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.N1-159374/2016)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.148, తేది: 09-08-2017 నందు వాయిదా వేయడమైనది)
(ఈ విషయములో తేది: 09-08-2017 నాడు జరిగిన కౌన్సిల్ ఎజెండాలో పొందుపరిచిన అనుబంధ సమాచారమును చదువుకొనగలరు).

4/158 - స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.236, ది.03-08-2017 చదవటమైనది.

**సర్కిల్-I ఏరియాలోని ఘంటసాల వెంకటేశ్వర రావు కమర్షియల్ కాంప్లెక్సు, భవానిపురం యం.సి. షాపింగ్ కాంప్లెక్సు, కాళేశ్వరరావు యం.సి. జనరల్ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్సు, లాల్ బహదూర్ శాస్త్రి యం.సి. హోల్‌సేల్ క్లాత్ మార్కెట్, కాకరపర్తి భావన్నారాయణ కమర్షియల్ కాంప్లెక్సు, పాదుర్తి సుందరమ్మ హై స్కూల్ షాపింగ్ కాంప్లెక్సు, చిట్టినగర్ మార్కెట్ కమర్షియల్ కాంప్లెక్సు, చిట్టినగర్ కమర్షియల్ కాంప్లెక్సు-2, రాంగోపాల్ సత్రం స్టాల్స్, హనుమంతరాయ ఫిష్ మార్కెట్, న్యూ కాళేశ్వరరావు జనరల్ మార్కెట్, హోల్‌సేల్ ఫ్లవర్ మార్కెట్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ క్యాంటీన్, కె.బి.యన్. కాంప్లెక్సు దగ్గర గల డ్వాక్రా బజార్ స్టాల్, గాంధిజీ మిని క్లాత్ మార్కెట్** నందలి జాబితాలో చూపిన విధముగా షాపుల లీజుకాలములు పూర్తి అయినందున సదరు షాపుల ప్రస్తుతము

ఉన్న నెలసరి అద్దెపై 3 సంవత్సరముల కాలమునకు 33 1/3% పెంపుదల చేసి లీజుకాలము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది (షాపుల వారి జాబితా జతపరచడమైనది).

సదరు ప్రతిపాదనలపై స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.125, ది.27-06-2016 ద్వారా "స్థాయీ సంఘము వారి పరిశీలనార్థము వాయిదా వేయడమైనది."

తదుపరి, విజయవాడ నగరములో కృష్ణా పుష్కరములు-2016 సందర్భముగా రోడ్ల వెడల్పు చేయు సమయమున, కనక దుర్గా ఫ్లై ఓవర్ నిర్మాణము కొరకు కొన్ని కాంప్లెక్సులు మరియు కొన్ని షాపులు తొలగించినారు. తొలగించిన షాపులను తీసి, మిగిలిన షాపులకు (షాపుల యొక్క లీజు రెన్యూవల్ జాబితాలు జతపరచడమైనది) అనగా ప్రస్తుతము వ్యాపారము జరుగుచున్న షాపులకు గల ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంపుదల చేసి, మూడు సంవత్సరముల కాలమునకు లీజు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచగా, స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.461 ది.08-02-2017 ద్వారా "రికార్డులు పరిశీలనార్థము వాయిదా వేయడమైనది" గా తీర్మానించినారు.

తదుపరి, స్థాయీ సంఘము వారు వారి తీర్మానము నెం.520, ది.10-03-2017 నందు "ఒరిజినల్ లీజుదారులను గుర్తించి షాపులలో ఉన్న సబ్ లీజుదారులపై చర్యలు తీసుకొనవలసినదిగాను, అలాగే ఒరిజినల్ లీజుదారుల నుండి కమీషనరు గారి పేరుతో లీజు ఎక్స్‌టెన్షన్ కొరకు అర్జీలు సేకరించవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది" .

పైన తెలిపిన తీర్మానము ప్రకారము లీజుదారులందరికి నోటీసులు జారీచేసి, వారి నుండి అర్జీలను స్వీకరించి మరియు సబ్ లీజుదారుల వివరములు తెలియజేయడమైనది. తదుపరి స్థాయీ సంఘము వారి ముందు ఉంచగా, స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.32 ది.06-04-2017 ద్వారా ఈ క్రింద తెలియజేయబడిన ప్రకారము తీర్మానము ఆమోదించినారు.

1) లీజు రెన్యూవల్ చేయుటకుగాను లీజుదారుడు ముందుగా కార్పోరేషన్‌తో రిజిష్టరు అగ్రిమెంటు 45 రోజులలో చేసుకొనవలయును. లేని యెడల కార్పోరేషన్ నిబంధనల ప్రకారము చట్టరీత్యా చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

2) గుర్తించబడిన సబ్ లీజుదారుల అర్జీలను పరిశీలనార్థము స్వీకరించవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించుచూ తీర్మానించడమైనది".

సదరు విషయమై, పైన తెలిపిన సర్కిల్-I పరిధిలో గల కాంప్లెక్సుల (జాబితా ప్రకారము) నందు 285 షాపుల లీజుదారులకుగాను 175 మంది లీజు రెన్యువల్ అగ్రిమెంటు రిజిస్ట్రేషన్ కొరకు మరియు 16 మంది పేరు మార్పు కొరకు సుముఖత (Consent) అర్జీలను యిచ్చియున్నారు. మరియు పైన తెలిపిన కాంప్లెక్సులలోని 22 మంది యితర లీజుదారులు (ప్రస్తుతము లీజు రెన్యువల్స్ జాబితాలో లేనివారు) Consents యిచ్చియున్నారు (స్టేట్‌మెంట్ జతచేయడమైనది).

లీజు అగ్రిమెంట్లు రిజిష్టరు చేయుటకు ముందుగా లీజు ఉత్తర్వులు మంజూరు చేసియుండవలయునని మరియు ప్రస్తుతము అమలులో ఉన్న లీజుకాలమునకు ఉత్తర్వులు నందు పేర్కొనబడిన పెంచిన అద్దెపై స్టాంప్ డ్యూటీ, యితర ఛార్జీలు లెక్కించవలసియున్నదని రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు తెలియజేసినారు మరియు విడివిడిగా ఒక్కొక్క లీజుదారునకు రిజిస్ట్రేషన్ చేయవలసియున్నందున రోజుకు సుమారు 10 మంది లీజుదారుల యొక్క లీజు అగ్రిమెంట్లను మాత్రమే రిజిస్ట్రేషన్ చేయుటకు వీలుపడునని తెలియజేసినారు.

స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.236, ది.03-08-2017 ద్వారా "కార్పోరేషన్‌కు ఆదాయవనరులకు సంబంధించిన అంశము కనుక కౌన్సిల్‌లో గౌరవ సభ్యులందరి అభిప్రాయము మేరకు నిర్ణయము తీసుకొనుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది".

కావున, జాబితాలో చూపబడిన షాపుల లీజులు ప్రతి మూడు సంవత్సరములకు ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంచి రెన్యువల్ చేయవలసినదిగాను, తదుపరి లీజుదారులు తమ సొంత ఖర్చులతో లీజు అగ్రిమెంటు రిజిష్ట్రేషన్ చేసుకొనుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగాను మరియు సబ్ లీజుదారులు పేరు మార్పు కొరకు దాఖలు చేసిన అర్జీలపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N1-127850/2016)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.149, తేది: 09-08-2017 నందు వాయిదా వేయడమైనది)

(ఈ విషయములో తేది: 09-08-2017 నాడు జరిగిన కౌన్సిల్ ఎజెండాలో పొందుపరిచిన అనుబంధ సమాచారమును చదువుకొనగలరు).

5/159 - స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.237, ది.03-08-2017 చదవటమైనది.

**సర్కిల్-II ఏరియాలోని గోవిందరాజుల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్సు, మహంతి మార్కెట్ కాంప్లెక్సు, వెలిదెండ్ల హనుమంతరాయ కమర్షియల్ కాంప్లెక్సు, డా.యన్.టి.ఆర్. పార్కింగ్ కం కమర్షియల్ కాంప్లెక్సు, అరండల్ మున్సిపల్ కార్పోరేషన్ కాంప్లెక్సు, అజిత్‌సింగ్ నగర్ యం.కె.బేగ్ షాపింగ్ కాంప్లెక్సు, సింగ్‌నగర్ స్టేడియం కాంప్లెక్సు, మధురానగర్ షాపింగ్ కాంప్లెక్సు, దుర్గాపురం మార్కెట్ షాపింగ్ కాంప్లెక్సు, రాజగోపాలాచారి మార్కెట్ కాంప్లెక్సు, రాజగోపాలాచారి మార్కెట్ న్యూ షాప్స్ కాంప్లెక్సు, సన్యాసిరాజు స్ట్రీట్ కాంప్లెక్సు, గరిమెళ్ల సత్యనారాయణ షాపింగ్ కాంప్లెక్సు-II, శ్రీకృష్ణదేవరాయ షాపింగ్ కాంప్లెక్సు, రెహమాన్ పార్క్ షాప్స్, గుజ్జుల సరళాదేవి కళ్యాణమండపము సమీపమున స్టాల్స్, శాంతి నగర్ మార్కెట్, ప్రకాష్‌నగర్ ఫిష్ మార్కెట్‌ల** నందలి జాబితాలో చూపిన విధముగా షాపుల లీజుకాలములు పూర్తి అయినందున సదరు షాపుల ప్రస్తుతము ఉన్న నెలసరి అద్దెపై 3 సంవత్సరముల కాలమునకు 33 1/3% పెంపుదల చేసి లీజుకాలము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది(షాపుల వారి జాబితా జతపరచడమైనది).

సదరు ప్రతిపాదనలపై, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.484, ది.10-03-2017 ద్వారా "షాపుల లీజులు పునఃపరిశీలించవలసినదిగా తీర్మానించడమైనది".

సదరు తీర్మానము ప్రకారము, రెన్యువల్ చేయవలసిన షాపుల లీజులను పునఃపరిశీలించి షాపుల నందలి సబ్ లీజుదారులను గుర్తించి జాబితాను తయారుచేసి, సదరు సబ్ లీజుల యొక్క షాపుల లీజుల విషయములో నిర్ణయము కొరకు మరియు మిగిలిన షాపుల యొక్క లీజుకాలము పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచగా స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.33, ది.06-04-2017 ద్వారా ఈ క్రింద తెలియజేయబడిన ప్రకారము తీర్మానము ఆమోదించినారు.

1) రాజగోపాలాచారి మార్కెట్ కాంప్లెక్సు మరియు రాజగోపాలాచారి న్యూ షాపింగ్ కాంప్లెక్సుల యొక్క లీజుదారులను మినహాయించుచూ మిగిలిన లీజుదారుల లీజు రెన్యువల్ చేయుటకుగాను లీజుదారుడు ముందుగా కార్పోరేషన్‌తో రిజిష్టరు అగ్రిమెంటు 45 రోజులలో చేసుకొనవలయును. లేని యెడల కార్పోరేషన్ నిబంధనల ప్రకారము చట్టరీత్యా చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

2) గుర్తించబడిన సబ్ లీజుదారుల అర్జీలను పరిశీలనార్థము స్వీకరించవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించుచూ తీర్మానించడమైనది".

సదరు విషయమై, పైన తెలిపిన సర్కిల్-II పరిధిలో గల కాంప్లెక్సుల (జాబితా ప్రకారము) నందు 138 షాపుల లీజుదారులకుగాను 97 మంది లీజు రెన్యువల్ అగ్రిమెంటు రిజిష్ట్రేషన్ కొరకు మరియు 38 మంది పేరు మార్పు కొరకు సుముఖత (Consent) అర్జీలను యిచ్చియున్నారు. మరియు పైన తెలిపిన కాంప్లెక్సులలోని 47 మంది యితర లీజుదారులు (ప్రస్తుతము లీజు రెన్యువల్స్ జాబితాలో లేనివారు) Consents యిచ్చియున్నారు (స్టేట్‌మెంట్ జతచేయడమైనది).

లీజు అగ్రిమెంట్లు రిజిష్టరు చేయుటకు ముందుగా లీజు ఉత్తర్వులు మంజూరు చేసియుండవలయునని మరియు ప్రస్తుతము అమలులో ఉన్న లీజుకాలమునకు ఉత్తర్వులు నందు పేర్కొనబడిన పెంచిన అద్దెపై స్టాంప్ డ్యూటీ, యితర ఛార్జీలు లెక్కించవలసియున్నదని రిజిష్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు తెలియజేసినారు మరియు విడివిడిగా ఒక్కొక్క లీజుదారునకు రిజిష్ట్రేషన్ చేయవలసియున్నందున రోజుకు సుమారు 10 మంది లీజుదారుల యొక్క లీజు అగ్రిమెంట్లను మాత్రమే రిజిష్ట్రేషన్ చేయుటకు వీలుపడునని తెలియజేసినారు.

స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.237, ది.03-08-2017 ద్వారా "కార్పోరేషన్‌కు ఆదాయవనరులకు సంబంధించిన అంశము కనుక కౌన్సిల్‌లో గౌరవ సభ్యులందరి అభిప్రాయము మేరకు నిర్ణయము తీసుకొనుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది".

కావున, జాబితాలో చూపబడిన షాపుల లీజులు ప్రతి మూడు సంవత్సరములకు ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంచి రెన్యువల్ చేయవలసినదిగాను, తదుపరి లీజుదారులు తమ సొంత ఖర్చులతో లీజు అగ్రిమెంటు రిజిష్ట్రేషన్ చేసుకొనుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగాను మరియు సబ్ లీజుదారులు పేరు మార్పు కొరకు దాఖలు చేసిన అర్జీలపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.N3-159377/2016)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.150, తేది: 09-08-2017 నందు వాయిదా వేయడమైనది)
(ఈ విషయములో తేది: 09-08-2017 నాడు జరిగిన కౌన్సిల్ ఎజెండాలో పొందుపరిచిన అనుబంధ సమాచారమును చదువుకొనగలరు).

6/160 - స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.238, ది.03-08-2017 చదవటమైనది.

**సర్కిల్-III ఏరియాలోని దర్శిపేట వెజిటబుల్ మార్కెట్, పటమటలంక, కృష్ణలంక షాపింగ్ కాంప్లెక్సు, బియ్యపు కొట్ల బజార్ కాంప్లెక్సు, ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పోరేషన్ స్టేడియం కాంప్లెక్సుల** నందలి జాబితాలో చూపిన విధముగా షాపుల లీజుకాలములు పూర్తి అయినందున సదరు షాపుల ప్రస్తుతము ఉన్న నెలసరి అద్దెపై 3 సంవత్సరముల కాలమునకు 33 1/3% పెంపుదల చేసి లీజుకాలము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది (షాపు వారి జాబితా జతపరచడమైనది).

సదరు విషయమై స్థాయీ సంఘము వారి ముందు ఉంచగా తీర్మానము నెం.485 ది.10-02-2017 ద్వారా స్థాయీ సంఘము వారు "షాపుల లీజులు పున:పరిశీలించవలసినదిగా తీర్మానించడమైనది" .

సదరు తీర్మానము ప్రకారము, రెన్యువల్ చేయవలసిన షాపుల లీజులను పున:పరిశీలించి షాపుల నందలి సబ్-లీజుదారులను గుర్తించి జాబితాలను తయారుచేసి సదరు సబ్-లీజుల యొక్క షాపుల లీజుల విషయములో మరియు మిగిలిన షాపుల యొక్క లీజుకాలము పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు

ఉంచగా తీర్మానము నెం.34, ది.06-04-2017 ద్వారా ఈ క్రింద తెలియజేయబడిన ప్రకారము తీర్మానము ఆమోదించినారు.

1) లీజు రెన్యూవల్ చేయుటకుగాను లీజుదారుడు ముందుగా కార్పోరేషన్‌తో రిజిష్టరు అగ్రిమెంటు 45 రోజులలో చేసుకొనవలయును. లేని యెడల కార్పోరేషన్ నిబంధనల ప్రకారము చట్టరీత్యా చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

2) గుర్తించబడిన సబ్ లీజుదారుల అర్జీలను పరిశీలనార్థము స్వీకరించవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించుచూ తీర్మానించడమైనది".

సదరు విషయమై, పైన తెలిపిన సర్కిల్-III పరిధిలో గల కాంప్లెక్సుల (జాబితా ప్రకారము) నందు 8 షాపుల లీజుదారులకుగాను 6 మంది లీజు రెన్యువల్ అగ్రిమెంటు రిజిష్ట్రేషన్ కొరకు మరియు 2 మంది పేరు మార్పు కొరకు సుముఖత (Consent) అర్జీలను యిచ్చియున్నారు. మరియు పైన తెలిపిన కాంప్లెక్సులలోని 33 మంది యితర లీజుదారులు (ప్రస్తుతము లీజు రెన్యువల్స్ జాబితాలో లేనివారు) Consents యిచ్చియున్నారు (స్టేట్‌మెంటు జతచేయడమైనది).

లీజు అగ్రిమెంట్లు రిజిష్టరు చేయుటకు ముందుగా లీజు ఉత్తర్వులు మంజూరు చేసియుండవలయునని మరియు ప్రస్తుతము అమలులో ఉన్న లీజుకాలమునకు ఉత్తర్వులు నందు పేర్కొనబడిన పెంచిన అద్దెపై స్టాంప్ డ్యూటీ, యితర ఛార్జీలు లెక్కించవలసియున్నదని రిజిష్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు తెలియజేసినారు మరియు విడివిడిగా ఒక్కొక్క లీజుదారునకు రిజిష్ట్రేషన్ చేయవలసియున్నందున రోజుకు సుమారు 10 మంది లీజుదారుల యొక్క లీజు అగ్రిమెంట్లను మాత్రమే రిజిష్ట్రేషన్ చేయుటకు వీలుపడునని తెలియజేసినారు.

స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.238, ది.03-08-2017 ద్వారా "కార్పోరేషన్‌కు ఆదాయవనరులకు సంబంధించిన అంశము కనుక కౌన్సిల్‌లో గౌరవ సభ్యులందరి అభిప్రాయము మేరకు నిర్ణయము తీసుకొనుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది".

కావున, జాబితాలో చూపబడిన షాపుల లీజులు ప్రతి మూడు సంవత్సరములకు ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంచి రెన్యువల్ చేయవలసినదిగాను, తదుపరి లీజుదారులు తమ సొంత ఖర్చులతో లీజు అగ్రిమెంటు రిజిష్ట్రేషన్ చేసుకొనుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగాను మరియు సబ్ లీజుదారులు పేరు మార్పు కొరకు దాఖలు చేసిన అర్జీలపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.N5-159379/2016)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.151, తేది: 09-08-2017 నందు వాయిదా వేయడమైనది)
(ఈ విషయములో తేది: 09-08-2017 నాడు జరిగిన కౌన్సిల్ ఎజెండాలో పొందుపరిచిన అనుబంధ సమాచారమును చదువుకొనగలరు).

7/161- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అనేక స్థలములలో కొన్ని భవనములు శిధిలావస్థలో వున్నవి. సదరు ఆస్థులపై ఏ విధమైన ఆదాయము రాక, నిరూపయోగముగా ఉండి, స్థలములలో కొంత మేర ఆక్రమణలు జరుగు అవకాశము ఉన్నది. ప్రస్తుతము, నగరపాలక సంస్థ ఆర్థిక వనరులను పెంపొందించుకొను అవసరము ఉన్నందున, ఈ క్రింద

తెలియజేయబడిన నాలుగు స్థలములందు పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (PPP) Mode ద్వారా మరియు బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ (BOT) సిస్టమ్ ననుసరించి అభివృద్ధి పరచుకొనుటకు అనుమతి కోరటమైనది.

| Sl. No. | Location | Existing Land Position | Total Extent of site in Sq. Yds. | Total exten Value as per Registration Department Rs. |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | Labbipet, Brundavan Colony, Vijayawada, Ward No.11, Block No.23, NTS No.1242. | Municipal Quarters Building. But, it is in dilapidated condition. | 1880 @ Rs. 44,000 per Sq. yd. | 8,27,20,000 |
| 2 | Hanumanpet, Vijayawada, Ward No.8, Block No.32, NTS No.972/1. | Jandhyala Dakshinamurthy School. It is in dilapidated condition and school also shifted to another area. | 2300.19 @ Rs.38,500 per Sq. yd. | 8,85,57,315 |
| 3 | Vijayawada Municipal Corporation Guest House, Ward No.10, Block No.10, NTS No.329. | Old Guest House building existing in the middle of the Vijayawada city. | 3712 @ Rs.60,500 per Sq. yd | 22,45,76,000 |
| 4 | Kabela, Ward No.13, Block No.1, NTS No.6/1 | Vacant Site | 4453 @ Rs.22,000 per Sq. yd. | 9,79,66,000 |

పైన చూపబడిన వరుస నెం.1, 2 మరియు 4 ప్రదేశములలో Residential / Commercial Apartments నిర్మాణము చేపట్టుటకు మరియు వరుస నెం.3లో తెలియజేయబడిన మున్సిపల్ గెస్ట్ హౌస్ ప్రాంతములో Three Star Hotel నిర్మించిన యెడల సదరు ఏరియాలలో ఆహ్లాదమును పెంపొందించి నగరపాలక సంస్థకు ఆదాయ వనరులను సమకూర్చుకొనవచ్చును.

కావున, ప్రభుత్వము G.O.Ms.No.160 MA & UD Department, dt.06-04-2006 ప్రకారము పైన తెలిపిన నాలుగు ప్రదేశములలో PPP Mode and BOT System ద్వారా భవనములు నిర్మించుటకు సదరు ప్రాజెక్టును సూపర్‌వైజింగ్, మోనిటరింగ్, బిడ్ ప్రాసెస్, మేనేజ్‌మెంట్ ఆఫ్ EOI (Expression of Interest), ప్లాన్స్, ఫైనాన్స్, ప్రాజెక్ట్ మెయింటెనెన్స్ కొరకు ఈ క్రింద తెలియజేయబడిన అధికారులతో కమీటిని ఏర్పాటు చేయుటకు అనుమతి కోరటమైనది.

| | |
|---|---|
| 1) Commissioner, VMC. | Chairman |
| 2) The Chief Engineer, VMC. | Member |
| 3) The Chief City Planner, VMC. | Member |
| 4) Examiner of Accounts, VMC. | Member |
| 5) Estate Officer, VMC. | Convener & Member |
| 6) Representative of the Consultancy Organization (to be appointed). | Member |

మరియు PPP Mode పద్ధతిని అనుసరించి నిర్మాణ ప్రాజెక్టును పరిశీలించుటకుగాను, టెక్నికల్ కన్సల్టెంట్‌ను నియమించుకొనవలయును. సదరు కన్సల్టెంట్ ఈ దిగువ తెలిపిన ప్రాజెక్టు వర్క్సు పూర్తిగా పరిశీలించి కన్సల్టెన్సీ సంస్థ ప్రతి కట్టడమునకు విడివిడిగా అవసరమైయున్న ప్రాథమిక పత్రములు (సర్టిఫికేట్స్) తయారు చేసి, కమీటి నందు సమీక్ష చేసిన తదుపరి యింకనూ తయారు చేయవలసిన డాక్యుమెంట్లను, తీసుకొనవలసిన చర్యలను నిర్ణయించి కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి అందజేయవలెను.

పైన తెలిపిన ప్రాజెక్టు ద్వారా కట్టడములు PPP Mode మరియు BOT System ద్వారా, ప్రాజెక్టును చేపట్టుటకు అనుసరించవలసిన విధి విధానములను పైన తెలియజేయబడిన కమిటీ సభ్యులతో మరియు టెక్నికల్ కన్సల్టెంట్‌తో చర్చించి, తగు చర్యలు తీసుకోవటానికి కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి ఆథరైజేషన్ యివ్వవలసినదిగా అనుమతి కొరకు కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N5-121423/2017)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.154, తేది: 09-08-2017 నందు వాయిదా వేయడమైనది)

8/162- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో కొత్త నిర్మాణములు, పాత భవనముల స్థానంలో నూతన భవనములు మార్చి తిరిగి నిర్మించుట మరియు అపార్టుమెంట్ల నిర్మాణముల వలన వచ్చు వ్యర్థ పదార్థములు (డెబ్రీస్) అనగా ఇసుక, కంకర, ఇటుకలు మరియు సున్నము వగైరా మెటీరియల్స్ ను ఖాళీ స్థలములలో, రోడ్డు మార్జిన్‌లలో రోడ్లపై పడేయుట వలన ఆయా వీధులలో నివసించు నివాసితులకు, కాలి బాటసారులకు, వాహనదారులకు చాలా ఇబ్బందికరముగా ఉంటున్నది. మరియు స్వచ్ఛాంధ్రప్రదేశ్ పథకమును అమలుపరచుటకు స్వచ్ఛ సర్వేక్షణ్ నందు మంచి ర్యాంకింగ్ పొందుటకు చాలా ఆటంకము కలుగుచున్నది. ఈ విషయంపై స్వచ్ఛాంధ్రకార్పోరేషన్ వారు ఈ వ్యర్థ పదార్థముల వలన ఎవరికీ ఏ విధమైన ఇబ్బంది లేకుండా చేయు నిమిత్తము నగరములోని వీధులలో తిరుగుచూ సదరు డెబ్రీస్‌ను ఒకచోటికి చేర్చి ఆ డెబ్రీస్‌ను ఉపయోగించి ఇటుకలు, టైల్స్ తయారు చేయుట ద్వారా సదరు డెబ్రీస్‌ను సద్వినియోగములోనికి తెచ్చుటకొరకు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ వారిచే విజయవాడ, విశాఖపట్నం మరియు తిరుపతిలలో ఈ పథకము అమలు పరుచుటకు టెండర్లు పిలువగా తక్కువ బిడ్ కోట్ చేసిన మెస్సర్స్ వి.వి.డి. కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్, బెంగళూరు వారికి స్వచ్ఛాంధ్రకార్పోరేషన్ వారి లేఖ నెం.60(2)/SAC/C & D/ 2016, ది.06-03-2017 లెటర్ ఆఫ్ అవార్డు ఇచ్చియున్నారు.

లెటర్ ఆఫ్ అవార్డు ఈ క్రింది షరతులకు లోబడియున్నది. మెస్సర్స్ వి.వి.డి. కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్, బెంగళూరు వారు ఈ ప్రాజెక్టును చేపట్టు విధి విధానములను తెలియజేయుచు డిజైన్ చేసి, నిర్మించి, నిర్వహించి బదిలీ చేయు పద్ధతిలో (DBOT) విజయవాడ నగరపాలక సంస్థ వారితో కన్‌సెషన్ అగ్రిమెంట్ చేసుకొనవలసివున్నది. మెస్సర్స్ వి.వి.డి. కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్, బెంగళూరు వారు విజయవాడ నగరపాలక సంస్థ వారితో కన్‌సెషన్ అగ్రిమెంట్ చేసుకొను సమయములో విజయవాడ నగరపాలక సంస్థ వారికి పెర్‌ఫార్మెన్సు గ్యారంటీ క్రింద రూ.50 లక్షలు చెల్లించవలసివున్నది. మెస్సర్స్ వి.వి.డి. కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్, బెంగళూరు వారు ఈ ప్రాజెక్ట్ అమలు నిమిత్తము సమగ్ర కార్యాచరణ పథకమును విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆమోదము కొరకు సమర్పించవలసివున్నది.

ఈ ప్రాజెక్టు అమలుపరచుటకు 5 ఎకరముల స్థలము కోరియున్నారు. స్థలము కేటాయింపు విషయమై ఏజెన్సీ వారు కోరినంత స్థలము లేనందున కమీషనరు వారు మెస్సర్స్ వి.వి.డి. కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్, బెంగళూరు వారితో సంప్రదింపులు జరిపి 3½ ఎకరముల స్థలములో ప్రాజెక్టు అమలుచేయుటకు ప్రతిపాదించియున్నారు. కావున స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ (SAC) వారు నిర్ణయించిన రేట్ల ప్రకారము డెబ్రీస్ ప్రాసెసింగ్ చేయుటకు, ప్లాంటు వద్దకు తరలించుటకు, అగు ఖర్చును భవన యజమానుల నుండి వసూలు చేసుకొను విధముగా, మెస్సర్స్ వి.వి.డి. కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్, బెంగళూరు వారితో అగ్రిమెంటు కుదుర్చుకొనుటకు మరియు 3½ ఎకరముల స్థలము కార్పోరేషన్ వారి నియమ నిబంధనలకు లోబడి లీజు అద్దె పద్ధతిపై కేటాయించుటకు కమీషనర్ గారిని అనుమతించవలసినదిగా కోరుచూ కౌన్సిల్ వారికి వ్రాయబడిన ప్రియాంబులు ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.E9-135529/2016)

9/163 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో విద్యాధరపురం కబేళా ఏరియాలోని ఆర్‌సి.నెం.5, రెవెన్యూ వార్డు నెం.13, బ్లాకు నెం.1, ఎన్.టి.ఎస్.నెం.6/1 లో గల ఎకరాలు. 0.92 సెంట్లు విస్తీర్ణం గల స్థలమును ఉర్దూ గవర్నమెంటు జూనియర్ కాలేజి ఏర్పాటు చేయుటకు (free of cost basis) కేటాయించవలసినదిగా శ్రీ జలీల్ ఖాన్ గారు, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గారు కోరియున్నారు.

సదరు స్థలము టౌన్ సర్వేయరు గారి సర్వే రికార్డుల ప్రకారం ఆర్.ఎస్. నెం.5, రెవెన్యూ వార్డు నెం.13, బ్లాకు నెం.1, ఎన్.టి.ఎస్.నెం.6/1 లో విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన స్థలమై వున్నది.

కావున, పై అంశమును కౌన్సిల్ వారి ముందు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్సి.జి1-133074/2017)

10/164- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పారిశుద్ధ్య నిర్వహణ కొరకు 443 డ్వాక్వా / సి.ఎమ్.ఇవై. గ్రూపులలో 2984 మంది వర్కర్లు కౌన్సిల్ తీర్మానం నెం.17, తేది: 16-5-2017 ప్రకారం విధులు నిర్వహించడం జరుగుతున్నది.

ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థ యందు 2984 మంది వర్కర్లు మాత్రమే విధులు నిర్వహించుచున్నారు. సదరు వర్కర్లు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనులు (రోడ్లు ఊడ్చుట, మురుగు కాలువలు శుభ్రం చేయుట, ప్రతి ఇంటి నుండి బుట్టల ద్వారా చెత్తను సేకరించుట, చెత్తను బిన్నులలో మరియు టిప్పర్లలోకి ఎత్తుట, డ్రైయిన్ల నుండి సిల్టు తీయుట మొదలగు పనులు) చేయుటకుగాను వర్కర్లు గ్రూపులుగా ఏర్పడటమైనది. ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థ యందు పారిశుద్ధ్య పనులు 2984 మంది వర్కర్లు 443 గ్రూపులుగా ఏర్పడి కార్పోరేషన్ వారు పొందుపరచిన నియమ నిబంధనలకు లోబడి ఒడంబడిక పత్రమును సమర్పించి పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది.

సదరు గ్రూప్ యొక్క ఒక సంవత్సరం కాంట్రాక్టు పీరియడ్ అనగా (ది.1-4-2017 నుండి ది.30-9-2017) వరకు కౌన్సిల్ వారి తీర్మానం నెం.17, తేది: 16-5-2017 ప్రకారం ది.30-9-2017తో ముగియనున్నది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వులు G.O.Ms.No.279, dt.31-12-2015 ప్రకారం ఔట్ సోర్సింగ్ వర్కు ప్రకారం రాష్ట్రం మొత్తం ఒకే పద్ధతిలో సర్వే నిర్వహించి, టెండరు ప్రక్రియ నిర్వహించి పారిశుద్ధ్య పనుల నిర్వహణ ఏజన్సీలకు అప్పగించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

సదరు ఉత్తర్వుల ననుసరించి, కౌన్సిల్ వారి తీర్మానం నెం.536, 354, 407 & 505, తేది: 29-01-2016 ననుసరించి పారిశుద్ధ్య పనుల నిర్వహణను ఏజన్సీలకు అప్పగించవలసి యున్నది. విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన 59 శానిటరీ డివిజన్ల యందు M/s.Vision India, Gudivada వారిచే నివాసము, నివాసేతరము మరియు వాణిజ్య సముదాయముల అసెస్మెంట్ సర్వే నిర్వహించి ప్రిన్సిపల్ సెక్రటరీ గారి అడ్మినిస్ట్రేషన్ అనుమతిని పొంది చీఫ్ ఇంజనీరు వారి టెక్నికల్ అనుమతిని కూడా పొంది టెండర్ల దశలో ఉన్నది. సదరు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయుటకు ఆలస్యం జరుగుచున్నందున శానిటేషన్ పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా 443 గ్రూపులకు సంబంధించిన CMEY/DWACUA వారి ద్వారానే పనులు నిర్వహించవలసియున్నది. కావున, ది.1-10-2017 నుండి ది.31-12-2017 వరకు కొనసాగించుటకున్నూ అగు వ్యయము షుమారు రూ.10.5 కోట్లను మంజూరు చేయవలసినదిగాను మరియు 2017-18 ఆర్థిక సంవత్సరమునకు సాధారణ నిధులలో డ్వాక్వా / సి.ఎమ్.ఇవై. వర్కర్ల వేతనం క్రింద రూ.42 కోట్లు ప్రొవిజన్ కూడా చూపబడినది.

కావున, సదరు 10.5 కోట్ల మొత్తమును వేతనములుగా చెల్లించుటకుగాను టెండర్ల ప్రక్రియ పూర్తి అయిన వెంటనే, ప్యాకేజీలుగా విభజించి ఏజన్సీలకు అప్పగించిన తదుపరి ఏజన్సీల ద్వారానే వేతనములు చెల్లించు విధముగా చర్యలు గైకొనబడునని, అప్పటివరకు శానిటరీ డివిజన్ల యందు పారిశుద్ధ్య పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా 443 గ్రూపులకు సంబంధించిన CMEY/DWACUA వారి ద్వారానే పనులు నిర్వహించవలసియున్నదని వ్రాయబడిన ఆఫీసు వారి సూచన కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచటమైనది.
(Rc.F15-113014/2015)

11/165- భారత ప్రభుత్వం వారు దేశములో ఉన్న 500 నగరములలో ప్రాధమిక సౌకర్యములు మెరుగుపరచుటకుగాను ది.25-6-2015వ తేదీన భారత ప్రధాన మంత్రి గౌ॥శ్రీ నరేంద్రమోడి గారిచే ప్రతిష్ఠాత్మకంగా "అమృత్" (అటల్ మిషన్ ఫర్ రెజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్) పథకమును ప్రారంభించియున్నారు. ఈ అమృత్ పథకములో భాగముగా దేశములో 1 లక్ష జనాభా కంటే ఎక్కువ

వున్న నగరములలో ప్రాధమిక సౌకర్యములు మెరుగుపరచుటకు ఈ పథకము ద్వారా తగు చర్యలు తీసుకొనబడును.

అమృత్ పథకము క్రింద చేపట్టు పథకముల వివరములు తేది.3-11-2015న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు కౌన్సిల్ వారి ముందుంచగా సి.ఆర్.నెం.324 ద్వారా కౌన్సిల్ వారు ఆమోదించియున్నారు.

ఈ పథకము నందు మొదటిగా 2015-16 సంవత్సరమునకు సంబంధించి రాష్ట్ర వార్షిక ప్రణాళిక (State Annual Action Plan) ను ది.21-10-2015న జరిగిన సమావేశములో విజయవాడ నగర వార్షిక ప్రణాళికను ఆమోదించడమైనదని మేనేజింగ్ డైరక్టర్, ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ వారి లేఖ నెం.1495/APUFIDC/AMRUT/2015, తేది: 10-11-2015 ద్వారా తెలియచేసినారు. ఈ విషయమును ది.4-4-2016న కౌన్సిల్ వారి ముందుంచగా నగరపాలక సంస్థచే వెచ్చించవలసిన నిధులను నగరపాలక సంస్థ భరించలేదని నిర్ణయించి ఈ మొత్తము పథకమునకు కావలసిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం వారిచే ప్రత్యేక నిధులు కేటాయింపు ద్వారా పొంది పని పూర్తి చేయుటకు తీర్మానం నెం.7/7 నందు ఈ క్రింది విధముగా తీర్మానించుట జరిగినది.

*"విజయవాడ నగరపాలక సంస్థ ఆర్ధిక పరిస్థితి దృష్ట్యా నగరపాలక సంస్థ చెల్లించవలసిన వాటా కూడా రాష్ట్ర ప్రభుత్వం వారిని చెల్లించవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది"*

తదుపరి అపెక్స్ కమిటీ వారు అమృత్ పథకము నందు 2016-17 మరియు 2017-18 సంవత్సరములకు ఆమోదించిన రాష్ట్ర వార్షిక ప్రణాళికలలో 2016-17 సంవత్సరమునకు విజయవాడ నగరములో యు.జి.డి పథకము చేపట్టుటకు కేటాయించిన రూ.36.20 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం వారు G.O.No.211 MA&UD, dt.24-5-2017 నందు పరిపాలనా ఆమోదం ఇచ్చియున్నారు. ఈ పథకము క్రింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు మరియు విజయవాడ నగరపాలక సంస్థ వెచ్చించవలసిన భాగస్వామ్య నిధులు ఈ క్రింది విధముగా నిర్దేశించటమైనది.

| *క్రమ సంఖ్య* | *సంస్థ* | *మొత్తము (రూ. కోట్లలో)* |
|---|---|---|
| 1 | కేంద్ర ప్రభుత్వం | 10.01 |
| 2 | రాష్ట్ర ప్రభుత్వం | 5.80 |
| 3 | రాష్ట్ర ప్రభుత్వం (ప్రత్యేక నిధులు) | 6.84 |
| 4 | విజయవాడ నగరపాలక సంస్థ | 14.01 |
| 5 | టాక్సులు మరియు ఇతరములు | 3.22 |
| | పథకము మొత్తము విలువ | **39.88** |

అమృత్ పథకము రెండవ దశలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల వివరములు:

"విజయవాడ నగరములోని భూగర్భ మురుగు నీటి పారుదల సదుపాయము నందు పైపు లైన్లులేని ప్రాంతములలో పైపు లైన్లు వేయుట, శిధిలమైన / పనిచేయని పైపు లైన్ల స్థానములో కొత్త పైపు లైన్లు వేయుట మరియు అవసరమైన పంపింగ్ లైన్లు, పంపింగ్ స్టేషన్లు నిర్మించవలసి ఉన్నది".

రాష్ట్ర ప్రభుత్వం వారు G.O.Rt.No.223, MA&UD (BUD) Dept., dt.16-4-2016 నందు ఆంధ్రప్రదేశ్ లో గల అమృత్ నగరాలను రెండు రీజియన్లుగా విభజించి ప్రాజెక్టు డెవలప్‌మెంటు అండ్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌గా AECOM సంస్థను APUFIDC వారు నియమించియున్నారు.

AECOM సంస్థ వారు విజయవాడ నగరపాలక సంస్థ మూడు సర్కిల్స్‌లో భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థను పరిశీలించి పైపు లైన్లు లేని ప్రాంతములను, పైపు లైన్లు పాడయిపోవుట వలన మురుగు నీటి పారుదల సక్రమముగా జరగని ప్రాంతములను మరియు అదనముగా పంపింగ్ స్టేషన్లు నిర్మించవలసిన ప్రాంతములను గుర్తించుట జరిగినది. అనంతరం AECOM సంస్థ వారు విజయవాడ నగరపాలక సంస్థ అధికారుల సూచనల మేరకు మొదటి దశగా ప్రాధాన్యతా క్రమములో ప్రభుత్వం వారు 2016-17 ఆర్ధిక సంవత్సరమునకు రాష్ట్ర వార్షిక ప్రణాళికలో విజయవాడ నగరమునకు కేటాయించిన రూ.36.20 కోట్లకు డీటైల్డ్ రిపోర్టు తయారు చేయడమైనది. ఆ రిపోర్టు నందు

విజయవాడ నగరపాలక సంస్థ మూడు సర్కిల్స్ పరిధిలో ఈ క్రింది విధముగా పనులు చేపట్టుటకు ప్రతిపాదించడమైనది.

| | | |
|---|---|---|
| 1 | నూతన భూగర్భ మురుగునీటి పారుదల పైపు లైన్లు | 30.62 కి.మీ. |
| 2 | పాడయిన పైప్ లైన్ల స్థానములో నూతన భూగర్భ మురుగు నీటి పారుదల పైపు లైన్లు | 25.52 కి.మీ. |
| 3 | సర్కిల్-2 పరిధిలో పంపింగ్ స్టేషన్ నిర్మాణము (రైవస్ కెనాల్ ఎడమ గట్టు వద్ద) | 1 నెం. |
| 4 | సర్కిల్-3 పరిధిలో APIIC కాలనీ నందు పంపింగ్ స్టేషన్ నిర్మాణము | 1 నెం. |

పై తెలిపిన పనులు చేపట్టుటకు టాక్సులు మరియు ఇతరములతో కలిపి రూ.39.88 కోట్లకు AECOM వారు అంచనాలను తయారుచేసి డి.పి.ఆర్. నందు పొందుపరచడమైనది. ఈ అంచనా విలువలో నగరపాలక సంస్థ వాటా క్రింద రూ.17.23 కోట్లు నిధులు సమాకూర్చుకొనవలసియున్నది. స్థానిక సంస్థలు తమ వాటా నిధులుగా 14వ ఆర్థిక సంఘ నిధులను ఉపయోగించుకొనుట ద్వారా సమకూర్చుకొనవచ్చునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు G.O.No.85 MA & UD Dept., dt.8-3-2017 ద్వారా తెలియచేసియున్నారు.

ఆంధ్రప్రదేశ్ నందు అమృత్ పథకము అమలు చేయు మిగిలిన నగరములలో ఇప్పటికే పనులు ప్రారంభించిన దృష్ట్యా విజయవాడ నగరములో ఈ పథకము క్రింద పనులు చేపట్టి సకాలములో పూర్తి చేయవలసిన ఆవశ్యకత వున్నది.

కావున, పై తెలిపిన రూ.17.23 కోట్ల నిధులను 2017-18 సంవత్సరమునకు విజయవాడ నగరపాలక సంస్థకు కేటాయించిన 14వ ఆర్థిక సంఘ నిధుల నుండి సమకూర్చుకొనుటకు ప్రతిపాదించుచూ నగరములోని భూగర్భ మురుగునీటి వ్యవస్థ నందలి గ్యాప్‌లను పూర్తి చేసి భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచుటకు అమృత్ పథకము ద్వారా రూపొందించబడిన రూ.39.88 కోట్ల అంచనా విలువ ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.E9-134307/2015)

12/166- విజయవాడ నగర పరిధిలో గల పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్డును వెడల్పు చేయుటకు అవసరమైన ఇళ్ళ నిర్మాణాలు తొలగించుటకు ఎస్టిమేషన్ వేయుటకు ప్రతిపాదిత ఇంజనీరింగ్ శాఖకు పంపగా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్. & బి.) (FAC) విజయవాడ వారు లెటరు నెం.NH-5 to Mother Theressa Statue/AT02/2016, dt. 18-07-2016 ద్వారా ఈ క్రింద తెలిపిన 106 నిర్మాణాలు తొలగించుటకు వాటి నిర్మాణాల విలువను మధింపుచేసి పంపియున్నారు.

| వ. నెం. | పేరు | అడ్రస్ | ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ & బి) వారు నిర్ణయించిన స్ట్రక్చరల్ కాంపెన్సేషన్ (రూపాయలు) | రిమార్కులు |
|---|---|---|---|---|
| *1* | *2* | *3* | *4* | *5* |
| 1 | పి. మొహిద్దీన్ | 40-27-25 | 231769 | |
| 2 | 1. జి.శ్రీనివాసరావు,<br>2. ఎ. సాంబ శివరావు,<br>3. అబ్దుల్ గఫూర్ | 40-27-84 | 270004 | |
| 3 | 1. ఆర్. మాధవి, 2. ఎం. మేరి | 40-27-83 & 83A | 122988 | |
| 4 | 1. వీరబాబు, 2. పి. శివకుమార్,<br>3. ఆర్. సంగమమ & ఇతరులు | 40-27-83 & 83A | 113808 | |

| 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|
| 5 | ఎ. జాన్ | 40-27-80 | 0 | |
| 6 | ఎ.సైదమ్మ | 40-27-79 | 16574 | |
| 7 | ఎం. ఏసుపాదం | 40-27-78 | 0 | |
| 8 | 1. యు.సామ్రాజ్యం,<br>2. వి. శ్రీనివాసరావు | 40-27-77 | 5703 | |
| 9 | ఎం. ఏసుపాదం | 40-27-76 | 0 | |
| 10 | కె. తిరుమల రావు | 40-27-75 | 0 | |
| 11 | దివి లక్ష్మీ కాత్యాయని | 40-7-74 | 0 | |
| 12 | 1. ఎం. వెంకటేశ్వర రావు,<br>2. ఎం. ప్రభుదాస్,<br>3. ఎం. ప్రసాద్ | 40-27-73 | 17974 | |
| 13 | ఎం. దాసు | 40-27-72 | 8076 | |
| 14 | ఎం. జక్రయ్య | 40-27-71 | 5779 | |
| 15 | ప్రవీణ్ కుమార్ సాబు | 40-27-66 | 0 | |
| 16 | పి. రమణమ్మ | 40-7-64 | 0 | |
| 17 | డి.తిరుపతయ్య &<br>డి.వి.డి.ఎం. గౌతమ్ | 40-27-64 | 0 | |
| 18 | బి. వెంకమ్మ | 40-27-63 | 0 | |
| 19 | ఎం. ఇస్రాయిల్ | 40-27-63 | 82977 | |
| 20 | ఎం. కాటయ్య | 40-27-62 | 52993 | |
| 21 | ఎం. కాటయ్య | 40-27-62 | 20324 | |
| 22 | ఎం. క్రిపారావు | 40-27-61 | 147320 | |
| 23 | కె.యోహాను | 40-27-60 | 131728 | |
| 24 | కె. రాధారాణి | 40-27-60A | 69820 | |
| 25 | జి. సలోమి | 40-27-54 | 12002 | |
| 26 | ఎం. భారతి | 40-27-53 | 8514 | |
| 27 | ఎ. రహేలు | 40-27-52 | 46658 | |
| 28 | కె. రూబెను | 40-27-52 | 40494 | |
| 29 | ఎ. పరిపూర్ణ | 40-27-51 | 109385 | |
| 30 | లంక విల్సన్, తండ్రి: భూషణం | 40-27-50 | 45855 | |
| 31 | 1. కె.వి.ఎస్.ఎన్. ప్రసాద్<br>2. టి.శివ ప్రసాద్ | 40-27-37 | 29832 | |
| 32 | కె. విజయలక్ష్మి | 40-27-35 | 0 | |
| 33 | టి. రవివర్మ & టి.సుజాత | 40-27-34 | 0 | |
| 34 | ఎల్. శ్యాంసన్ | 40-27-39A | 0 | |
| 35 | ఎల్. కోటేశ్వరరావు | 40-27-39 | 0 | |
| 36 | జె. దుర్గారావు | 40-27-40 | 235649 | |
| 37 | డి. సుబ్రహ్మణ్యం & ఇతరులు | 40-27-43B & 41 | 0 | |
| 38 | డి.రాజారావు | 40-27-25 | 33734 | |
| 39 | కె.చిట్టిబాబు & సిహెచ్.సాయమ్మ | 40-27-44 | 15726 | |
| 40 | కె.దయావతి & ఇతరులు | 40-27-45 | 35806 | |
| 41 | టి.సాలమ్మ | 40-27-22 | 22810 | |
| 42 | కెంపు రత్నం | 40-27-21 | 5074 | |
| 43 | పి.చిన్న వెంకటేశ్వర్లు | 40-27-20 | 70371 | |
| 44 | ఎమ్.రామకృష్ణ | 40-27-19A | 132632 | |
| 45 | ఎమ్.రమేష్ | 40-27-19A | 137294 | |

| 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|
| 46 | ఎమ్.మానమ్మ | 40-27-19A | 39118 | |
| 47 | నలందా స్కూలు | | 10402 | |
| 48 | ఎమ్.మేరమ్మ | 40-27-17 | 21385 | |
| 49 | యు.రాజారావు | 40-27-16 | 35314 | |
| 50 | నలందా స్కూలు గేటు-6 | | 0 | |
| 51 | బి.కృష్ణ | 40-27-15 | 26648 | |
| 52 | ఎస్.సామ్రాజ్యం | 40-27-14 | 26161 | |
| 53 | కె.ప్రకాశరావు | 40-27-13 | 60336 | |
| 54 | వెంకటేశ్వరరావు | 40-27-12 | 85315 | |
| 55 | సిహెచ్.కమలమ్మ | 40-27-11 | 67431 | |
| 56 | జి.సుబ్రహ్మణ్యేశ్వరరావు | 40-27-27 | 4652 | |
| 57 | ఆర్.ఉమామహేశ్వరరావు | | 0 | |
| 58 | ఖాళీ ప్రదేశము | | 0 | |
| 59 | వై.నాగేశ్వరరావు | 40-27-6/5 | 0 | |
| 60 | వి.గోపి | 40-27-10-1 | 0 | |
| 61 | కె.బాబూరావు | 40-27-10 | 0 | |
| 62 | టి.శ్రీనివాస్ | 40-27-6/7 | 0 | |
| 63 | ఎస్.వీరభద్రరావు | 40-27-6/8 | 0 | |
| 64 | వి.లీలాధర కోటిరెడ్డి & ఇతరులు | 40-27-7 | 0 | |
| 65 | కె.లక్ష్మి | 40-27-6 | 0 | |
| 66 | ఎమ్.జగన్మోహన్ | 40-27-5/1 | 0 | |
| 67 | కె.బుచ్చి కోటయ్య | 40-27-5 | 0 | |
| 68 | పి.సత్యనారాయణ | 40-27-4/2 | 36574 | |
| 69 | పి.శివరామకృష్ణ | 40-27-4A | 33479 | |
| 70 | వై.గిరిధర్ | 40-27-4 | 37981 | |
| 71 | సిద్దార్ధ ఫార్మా స్యూటికల్ & హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజి | | 0 | |
| 72 | అర్బన్ హెల్త్ సెంటర్ | | 79338 | |
| 73 | వల్లూరి బసవయ్య చౌదరి | | 79292 | |
| 74 | ఎమ్.జ్యోతి | 40-27-2A | 22839 | |
| 75 | నగేష్ | 40-27-2A | 0 | |
| 76 | కె.ఉమాదేవి | 40-27-2/1 | 0 | |
| 77 | బి.ఎస్.ఎన్.ఎల్. క్వార్టర్స్ | | 125588 | |
| 78 | సిద్ధార్థ ఆర్ట్స్ & సైన్స్ కాలేజి | | 2362035 | |
| 79 | కె.వెంకట కృష్ణారావు | 60-4-1 | 437619 | |
| 80 | గద్దె బాబూరావు | 60-5-1 | 0 | |
| 81 | డా. ఎ.ఆర్.కుమార్ | 60-5-10 | 65158 | |
| 82 | పి.ఎస్.శాస్త్రి | 60-6-1 | 0 | |
| 83 | వై.రామకృష్ణ | 60-6-15/1 | 0 | |
| 84 | సి.హెచ్.రవి | 60-7-5 | 0 | |
| 85 | పవన్ రెసిడెన్సీ | 60-7-6 | 0 | |
| 86 | కె.మురళీకృష్ణ | 60-8-1 | 0 | |
| 87 | కె.రవికుమార్ & కె.పద్మ | 60-8-8 | 63301 | |
| 88 | బి.ఉషారాణి | | 0 | |
| 89 | ఖాళీ స్థలము | | 105916 | |
| 90 | ఖాళీ స్థలము | | 0 | |

| 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|
| 91 | కట్టుబడి జరుగుచున్నది | | 0 | |
| 92 | వై.బాల నాగేశ్వరి | 60-2-1B/2 | 0 | |
| 93 | బాల నాగేశ్వరి & ఇతరులు | 60-2-1B/1D | 132357 | |
| 94 | కానూరు అవినాష్ & లక్ష్మణ స్వామి | | 72290 | |
| 95 | జి.వరలక్ష్మి, వై.శ్రీలక్ష్మి | 60-2-1/1 | 58154 | |
| 96 | నరసింహారావు (శ్రావ్య టవర్స్) | 59-8/1-3/1 | 0 | |
| 97 | సిహెచ్.గాంధీబాబు | | 0 | |
| 98 | ఎమ్.సుబ్బారావు | 59-8-13 | 101364 | |
| 99 | గుప్తా | 59-8-13 | 289124 | |
| 100 | వంశీ | | 42305 | |
| 101 | పి.రామకృష్ణ | 59-12-11 | 60875 | |
| 102 | పి.కృష్ణకుమారి | 59-12-10 | 0 | |
| 103 | పి.సామ్రాజ్య లక్ష్మి | 59-13-1 | 6545 | |
| 104 | సాయి బాబు | 59-13-2 | 0 | |
| 105 | కె.రామచంద్రమూర్తి | 59-13-2/1 | 37537 | |
| 106 | వై.నరేంద్రబాబు | 59-13-39 | 0 | |
| 107 | ఎన్.విష్ణువర్ధన్ | 59-14-1/ & 1/3 | 0 | |
| | మొత్తము : | | **69,06,106/-** | |

పైన తెలిపిన నిర్మాణాలను తొలగించిన వాటికి ఎస్టిమేషన్ ప్రతిపాదిత ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) (FAC) విజయవాడ వారు లెటరు నెం.NH5 to Mother Theressa Statue/AT02/2016, dt.18-07-2016 ద్వారా ఎస్టిమేషన్ నిర్ణయించబడటమైనది.

కావున, సదరు మొత్తము రూ.69,06,106/-లు నష్ట పరిహారం చెల్లించుటకుగాను నిధులు మంజూరు చేయుటకు కౌన్సిల్ వారిని కోరుతూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి2-124190/2017)

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

13/167- 14వ డివిజన్ నందు శాసన సభ, పార్లమెంటు, మున్సిపల్ ఎన్నికలు జరిగినప్పుడు గత 30 సంవత్సరముల నుండి స్థానిక సాయి పబ్లిక్ స్కూలు నందు 18 బూత్‌లు మరియు వి.యం.సి. రౌండ్ టేబుల్ పాఠశాల నందు 2 బూత్‌లు ఏర్పాటుచేసి ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకొనేటట్లు అధికారులు ఏర్పాట్లుచేసే వారు మరియు డివిజన్ శానిటరీ మరియు బిల్లు కలెక్టరు ఆఫీసులు, స్థానికంగా ఉన్న V.B.M. కాలేజి నందు ఉండేవి. ప్రస్తుతం పైన తెలుపబడినటువంటి ప్రాంగణాలలో ఆయా ప్రాంగణాల యజమానులు వారి నివేశ స్థలాల్లో బహుళ అంతస్తుల భవనములు నిర్మించుకొనుట కొరకు ఉన్న భవనాలను పూర్తిగా తొలగించినందువలన శానిటరీ ఆఫీసు మరియు పారిశుద్ధ్య కార్మికులు హాజరుకు, మధ్యాహ్న భోజనం చేయుటకు, విశ్రాంతి తీసుకొనుటకు, ఆటోలు, ట్రై సైకిళ్ళు, పుష్‌కార్ట్స్, బ్లీచింగ్, సున్నం, కర్రలు, చీపుర్లు ఇతర సామగ్రి ఉంచుటకు బిల్లు కలెక్టరు గారి కార్యాలయానికి అంగన్‌వాడి కేంద్రాలకు ఎన్నికలు జరిగినప్పుడు మరియు కృష్ణా నదికి వరదలు వచ్చినప్పుడు తదితర అవసరాలకు కావలసినటువంటి భవన సదుపాయమును గీతానగర్ కరకట్ట ప్రక్కన ఉన్నటువంటి 1200 చ.గ.ల స్థలంలో నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

14/168- 14వ డివిజను నందు ఈ క్రింద ఉదహరించినటువంటి ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి సౌకర్యం కల్పించవలసినదిగా కోరుచున్నాను.

1. కృష్ణవేణి రోడ్డు
2. శివశంకర్ రోడ్డు
3. వి.ఎమ్.ఆర్. రోడ్డు
4. నీలవేణి రోడ్డు
5. సాయిరామ్ స్ట్రీట్
6. యర్రపోతు వారి రోడ్డు
7. గులాబీ రోడ్డు
8. గులాబీ రోడ్డు-2 చివర
9. సాయిబాబా రోడ్డు చివర
10. శివగంగా భవానీ రోడ్డు
11. రాయపాటి సత్తయ్య రోడ్డు చివర
12. రాయపాటి వెంకట రమణమ్మ రోడ్డు చివర
13. రాయపాటి కొండలరావు గారి రోడ్డు చివర
14. వెంకటేశ్వరస్వామి దేవస్థానం పొలం ప్రక్కన రోడ్డు

**శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

15/169- విజయవాడ నగరం అభివృద్ధి చెందుతున్న తరుణంలో నగరపాలక సంస్థకు కూడా ఏ విధంగా ఆదాయవనరులు పెంచాలో ఆలోచనచేసే విధంగా దీన్పైన ఒక సుదీర్ఘమైనటువంటి చర్చని కౌన్సిల్‌లో చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

16/170- స్వచ్ఛ విజయవాడగా తయారవ్వాలని నగరపాలక సంస్థ పని చేస్తుంది. అయితే దానికి ప్లాస్టిక్ కవర్లు పెద్ద సమస్యగా తయారైనది. కావున, విజయవాడ నగర పరిధిలో ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబర్ మరియు టి.డి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:-**

17/171- నగరపాలక సంస్థలోని మెప్మా సంస్థ వారు విద్యాధరపురంలోని గుప్తా సెంటర్ నందు రైతుబజారు కట్టియున్నారు. దానికి కావలసిన బోరును, గేట్లు మరియు కావలసిన మరమ్మత్తులు నా సొంత సొమ్ముతో చేయుటకు సిద్ధంగా వున్నాను. కావున, నా తండ్రిగారైన "గుండారపు సోమయ్య" గారి పేరును రైతు బజారుకి పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ జి. వెంకట రమణా రావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:-**

18/172- అజిత్‌సింగ్ నగర్, ఎల్.బి.యస్. నగర్, పటేల్ నగర్, సుందరయ్యనగర్, రాజీవ్ నగర్, ప్రకాష్‌నగర్, ప్రజాశక్తి నగర్, శాంతినగర్, రాధానగర్, కుందావారి కండ్రిక, ఎన్.యస్.సి. బోస్ నగర్, ఊర్మిళా సుబ్బారావు నగర్ కాలనీలకు విజయవాడ నగరపాలక సంస్థ వారిచే లే-అవుట్‌వేసి పేద వారికి ఎలాట్‌మెంట్ చేసిన వారికి మరియు నాన్ ఎలాట్‌మెంటు చేసిన వారికి నగరపాలక సంస్థ వారు రిజిష్ట్రరు చేసియున్నారు. పై తెలిపిన కాలనీల యందు కొంత మంది రిజిష్టరు చేసికొనియుండలేదు. కనుక వారికి వెంటనే రిజిష్టరు చేయగలరని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను కౌన్సిల్ నందు ప్రవేశపెట్టగా, కౌన్సిల్ తీర్మానము నెం.122, తేది: 09-08-2017 నందు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా, సదరు ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.47, తేది: 31-08-2017 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు:-**

19/173 - 2వ డివిజన్ సి.టి.ఓ. కాలనీ వద్ద గల పంట కాలువ రోడ్డు, NAC కళ్యాణ మండపం వద్ద నుండి భారతీనగర్ మెయిన్ రోడ్డు వరకు వుంది. ఈ రోడ్డుకు దివంగత నాయకులు **శ్రీ దేవినేని బాజీ ప్రసాదు** గారి పేరు పెట్టుటకు ప్రతిపాదించుచున్నాను. ఇందుకు ఇక్కడ కాలనీల వారందరూ అంగీకారము తెలిపినారు.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను కౌన్సిల్ నందు ప్రవేశపెట్టగా, కౌన్సిల్ తీర్మానము నెం.131, తేది: 09-08-2017 నందు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా, సదరు ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.48, తేది: 31-08-2017 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు:-**

20/174- 2వ డివిజన్‌లోని విజయలక్ష్మి కాలనీలోని పార్కు స్థలాన్ని కాలనీ కమిటీవారందరూ కలసి బాగుచేసి మొక్కలు నాటి, వాకింగ్ ట్రాక్ వేసుకున్నారు. ఇందుకు రూ.6.5 లక్షలు ఖర్చు అయినది. మరియు కమీషనర్ గారి పేరు మీద లక్ష రూపాయలు డి.డి. తీసి మేయరు గారి ద్వారా కమీషనర్ గార్కి అందజేయటం జరిగినది. ఈ పార్కునకు **కీ.శే. బోయపాటి మల్లిఖార్జున రావు** గారి పేరు పెట్టటానికి కాలనీ వారందరూ అంగీకరించినందువల్ల ఈ ప్రతిపాదన పెట్టుచున్నాను.

**ఈ క్రింది ప్రతిపాదనలు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు**
**ది.31-08-2017 సమావేశము నందు ప్రవేశ పెట్టగా,**
**"ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు"**

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

21/175- 2వ డివిజన్‌లోని కామినేని నగర్ నందు నిర్మించతలపెట్టిన స్కూలు భవనమునకు రెండు తరగతి గదులు నా ద్వారా నా భర్త గారైన శ్రీ దేవినేని బాజీ ప్రసాద్ గారి పేరు మీద, నా స్వంత ఖర్చులతో నిర్మించుటకు నిశ్చయించుకొనినాను. కావున, అనుమతించవలసిదిగా కోరుచున్నాను.

**శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

22/176- బి.ఆర్.టి.ఎస్. రోడ్డు నందు గల సిగ్నల్ పాయింట్స్ - 1) ఫుడ్ జంక్షన్, 2) భాను నగర్ జంక్షన్ వద్ద సిగ్నల్స్ లైట్స్ పనిచేయుట లేదు. వీటిని ప్రకాష్ ఆర్ట్స్ వారు మెయింటెయిన్ చేస్తున్నారని అన్నారు. కానీ అవి పనిచేయుట లేదు. దీని కారణంగా ట్రాఫిక్ అంతరాయం మరియు యాక్సిడెంట్స్ జరుగుచున్నవి. తక్షణమే వీటిని టైమ్ టు టైమ్ పనిచేయు విధంగా చూడవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, 35వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

23/177- కీ.శే.లు ఏడిద అప్పారావు గారు డోర్ నెం.6-13/4-26, టైలర్‌పేట, చిట్టినగర్ నందు నివాసము వుంటూ 2010వ సంవత్సరములో స్వర్గస్తులైనారు. వీరు స్థానిక పేద ప్రజలకు ఎంతో అండగా నిలచి ఎంతో సహాయకారిగా వుంటూ, స్థానికంగా చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన నివసించిన వీధికి ఏ పేరూ లేనందున **" ఏడిద అప్పారావు వీధి"** గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, కో-ఆప్షన్ మెంబర్ గారి ప్రతిపాదన:-**

24/178- మొఘల్‌రాజపురం 7వ డివిజన్‌లో డోర్ నెం.32-13/2-2 గల వీధికి స్థానికుల కోరిక మేరకు **కీ.శే. శ్రీ చాగర్లమూడి మాధవ రావు** గారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. ఇందుతోపాటు స్థానికులు ఇచ్చిన రిప్రజెంటేషన్ జతపరచుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

25/179- విజయవాడ నగర ప్రతిష్ఠను ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొంది **అర్జున అవార్డు** తెచ్చిన మన నగర నివాసి **వెన్నం జ్యోతి సురేఖ** ను అభినందిస్తూ, మన విజయవాడ నగరపాలక సంస్థ తరపున అభినందన సభను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

26/180- కార్పోరేషన్ పరిధిలోని 28వ డివిజన్, పోలీస్ కాలనీ ద్వారా క్రాంబ్వే రోడ్డు నుండి ఆర్.టి.సి. వర్క్ షాపు రోడ్డు వరకు ఉన్నటువంటి రోడ్డుకు **"హాజి షేక్ జమాలుద్దీన్ మసీదు వీధి"** గా నామకరణం చేయాలని స్థానిక ప్రజల తరపున ప్రతిపాదించుచున్నాను. ఈ ప్రతిపాదనతోపాటు స్థానికుల అభిప్రాయ సేకరణ సంతకాలను జతపర్చుచున్నాను.

27/181 - 28వ డివిజనులోని మిల్క్ కాలనీ మొదటి రోడ్డులోని డోరు నెం.76-14-55A నుండి 76-14-92A వరకు ఈ రోడ్డునకు **"మందలపు నాగేశ్వరరావు రోడ్డు"** గా నామకరణం చేయవలసినదిగా స్థానికుల నుండి లెటరు పూర్వకముగా యిచ్చిన లెటరుతో ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు మరియు
ఎక్స్-అఫిషియో మెంబర్లకు,
మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గారికి,

నకలు:- అందరు సూపరింటెండెంటులకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్) గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనర్ గారి టేబుల్‌నకు,
,, నోటీసు బోర్డునకు.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

***

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు మరియు టి.డి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

28/182 - విజయవాడ నగరపాలక సంస్థ నగరవాసులకు మంచినీరును అందించుచున్నాము. అందుకు మన రాష్ట్ర ముఖ్యమంతివర్యులు పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి నీటిని విజయవాడ కృష్ణానదికి మళ్ళించి విజయవాడ నగరమునకు మంచినీటిని అందించటంతోపాటు కృష్ణా ఆయకట్టు పొలములకు నీరు అందించటం జరిగిందని తెలియజేయుచున్నాము. ఈ సందర్భంగా నీటి వనరుల శాఖామాత్యులు "శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు" గారి కృషి ఎనలేనిది అని తెలియజేయుచున్నాము. అందువలన మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు నీటి వనరుల శాఖామాత్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు గారికి ధన్యవాదములు తెలియజేయుచున్నాము.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

29/183 - విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా అర్హత కల్గిన వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛనుదారులకు సంబంధించిన బ్యాంకు అకౌంట్ ఖాతా నందు తప్పనిసరిగా రూ.5,000/-లు నిల్వ డిపాజిట్ ఉండాలనే నిర్ణయం వలన మన పేద వృద్ధ పింఛనుదారులు తీవ్ర మానసిక ఆవేదనకు గురి అవుచున్నారు.

కావున, పింఛను లబ్దిదారులకు బ్యాంకు అక్కౌంట్ నందు "0" జీరో బ్యాలెన్స్ డిపాజిట్ ద్వారా ప్రతినెలా పింఛను చెల్లించబడునట్లు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

30/184 - రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పేదల నివాస గృహాలు కేటాయించుటకు అర్హత కల్గిన లబ్దిదారుల ఎంపికను డివిజన్లలో గ్రామ సభలు నిర్వహించి నిజమైన అర్హత కల్గిన లబ్దిదారులని ఎంపిక చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

31/185 - విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైనేజి నిర్మాణ పథకం శంఖుస్థాపన చేసి సంవత్సర కాలం అవుచున్నా, వన్‌టౌన్‌లోని కొన్ని డివిజన్లలో నిర్మాణపనులు ఇప్పటికీ ప్రారంభించబడలేదు. దీనివలన చిన్నపాటి వర్షాలకి కూడా రోడ్లు జలమయం అవుచున్నవి.

కావున, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వన్ టౌన్ డివిజన్లు అన్నింటిలో కూడా నిర్మాణ పనులు ప్రారంభించునట్లు పూర్తి స్థాయి చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

32/186- 59వ డివిజన్‌లోని బి.వి. సుబ్బారెడ్డి స్కూల్ వెనుక రేకుల షెడ్‌కు రిపేరు చేయించి మధ్యాహ్న భోజనము జరుపుటకు కేటాయించవలసినదిగా కోరుచున్నాను.

33/187 - కుందావారి కండ్రిక NSC బోస్ నగర్‌లోని ఇళ్ళలో కొన్నింటికి రిజిస్ట్రేషన్ లేనివి వున్నవి. కావున వీలైనంత త్వరగా రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబర్ మరియు వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:-**

34/188 - Housing for all పథకం క్రింద నగరపాలక సంస్థ మొదటి విడత మంజూరైన 12000 ఇళ్ళు అర్హులైన లబ్దిదారులకు రాజకీయాలకు అతీతంగా మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

35/189 - నగర పరిధిలో 59 డివిజన్లలో చంద్రన్న భీమా సరిగా అమలు జరుగలేదు. మరియొకసారి సర్వే చేయగలరని ప్రతిపాదించుచున్నాను.

36/190 - నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో హ్యాపీ సండే నిర్వహణకు రూ.12,00,000/- ఖర్చును ఆమోదిస్తూ, గతంలో కౌన్సిల్ తీర్మానం చేయడం జరిగింది. యిందుకు భిన్నంగా అధిక మొత్తంలో ఖర్చు చేస్తున్నారు. ఈ విధానములపై చర్చ జరిపి సరియైన విధానాలతో తీర్మానం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

37/191- 35వ డివిజనులో కొండ ప్రాంతం ఎక్కువగా వున్నది. డివిజనులో వాటర్ పైపులైన్ల లీకేజీలు, పైపులైన్ల రిపేర్లు తదితర పనులు చేయటానికి వర్కర్లు తక్కువగా వున్నారు. కావున, లీకేజీలు, పైపులైన్ల రిపేరు తదితర పనులు సకాలములో చేయుటకు వాటర్ వర్క్సులో తగు విధముగా వర్కర్లను పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ పల్లెం రవికుమార్, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

38/192 - కృష్ణలంక 22వ డివిజనులో భూగర్భ డ్రైనేజి పైపులైన్లు గతంలో వేసినవి పాడైనవి. ఇప్పుడు గృహాల అసెస్మెంట్లు పెరిగినందున UGD పైపులైన్లు పాత వాటిని తొలగించి పెద్ద సైజుల పైపులైన్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

39/193 - కృష్ణలంక 22వ డివిజను నందు విష జ్వరాలు ప్రబలి డివిజన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. కావున, జ్వరాల నివారణకు కృష్ణలంకనందున్న నగరపాలక సంస్థ హాస్పటల్స్ నందు అవసరమైన మందులు సక్రమంగా సప్లై చేయుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

****

**ది.15-09-2017 శుక్రవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

40/194- విజయవాడ నగరపాలక సంస్థ C.M.O.H. గారు ది.04-08-2017న C.E. గారికి వ్రాసిన యు.ఓ. నోటు నందు కమీషనర్ గారితో ది.02-08-2017న చర్చించి నగరపాలక సంస్థ ప్రధాన రహదారులైన మహాత్మా గాంధీ రోడ్డు, ఏలూరు రోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులను (24 x 7) 56 కిలోమీటర్ల యందు పరిశుభ్రముగా లిట్టర్ ఫ్రీ జోన్ క్రింద చెత్త రహితముగా ఉంచవలెనని ఆదేశములు ఇచ్చినారని తెలియజేస్తూ, సదరు పారిశుద్ధ్య పనులు నిర్వహించుటకు అవసరమగు 150 మంది వర్కర్లను 4 నెలలపాటు టెండర్లు ఆహ్వానించవలసినదిగా కోరియున్నారు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1x 150 x 4 Months = 600 man Months | 600 | Man Months | 11000.00 | Month | 6600000.00 |
| Sub-Total Amount Rs. | | | | | 6600000.00 |
| Add: ESI Employer Share @ 4.75% | | | | | 313500.00 |
| Add: EPF Employer Share @ 13.36% | | | | | 881760.00 |
| Provision for Contract Commission @ 5% | | | | | 330000.00 |
| Total : | | | | | 8125260.00 |
| **Or Say** | | | | | **8126000.00** |

కావున, సదరు పని నిమిత్తము అంచనా తయారు చేయగా, రూ.81,26,000/- (రూపాయలు అక్షరాల ఎనభై ఒక్క లక్షల ఇరవై ఆరు వేలు మాత్రమే) అవసరమగుచున్నవి. కావున, సదరు మొత్తమును నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి మంజూరు చేయుటకు మరియు 'e' ప్రొక్యూర్మెంట్ పద్దతిపై టెండర్లు పిలుచుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.వి1-116715/2017)

41/195- విజయవాడ నగరములో కృష్ణా పుష్కరములు ఘనంగా నిర్వహించుటకు మరియు పుష్కర స్నానమాచరించుటకు వచ్చిన యాత్రికుల సౌకర్యార్థం నగరములో చాలా అభివృద్ధి పనులు చేపట్టుట జరిగినది. అందులో భాగముగా పుష్కర ఘాట్లను అభివృద్ధిపరచుటకు భ్రమరాంబపురంలో కృష్ణలంక ప్రాంతములో ఘాట్‌ను ఏర్పాటు చేయుటలో ఆ ప్రదేశములో వున్న ఇళ్ళను తొలగించుట జరిగినది.

సదరు ప్రాంతములో తొలగించిన ఇళ్ళ సముదాయములో శ్రీ అబ్దుల్ అజీమ్ మరియు శ్రీ మొహమ్మద్ సలీం గారల డోర్ నెం.41-22/1-58, భ్రమరాంబపురం, కృష్ణలంక, విజయవాడ గా గల ఇల్లు శ్రీ అబ్దుల్ అజీమ్ యొక్క స్థల విస్తీర్ణము 39.00 చ.గజములు మరియు శ్రీ యం.డి. సలీం గారి స్థల విస్తీర్ణం 34.00 చదరపు గజముల స్థలములలో గల ఇండ్లను తొలగించుట జరిగినది.

స్థల యజమానులైన శ్రీ అబ్దుల్ అజీమ్ మరియు శ్రీ మొహమ్మద్ సలీం గారలు విజయవాడ నగరపాలక సంస్థపై హై కోర్టు రిట్ పిటీషన్ నెంబర్లు: 21197/16 & 24153/2016 వారి ఇళ్ళ తొలగింపుకు వ్యతిరేకముగా దాఖలు చేసినారు. మధ్యంతర ఉత్తర్వులు పొందినారు. విజయవాడ నగరపాలక సంస్థపై కోర్టు ధిక్కారణ కేసు నమోదు అయిన సి.సి. నెంబర్లు: 1352/16 & 1577/16.

మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్, హైదరాబాద్ వారి సలహాను అనుసరించి, సదరు స్థల యజమానులైన శ్రీ అబ్దుల్ అజీమ్ మరియు శ్రీ మొహమ్మద్ సలీం గారలను విజయవాడ నగరపాలక సంస్థ ది.16-08-2017 చర్చల నిమిత్తము ఆహ్వానించుట జరిగినది. సదరు చర్చల యందు వారు చాలా పేదవారమని సదరు స్థలము పట్టా స్థలమని 2006వ సంవత్సరములో కొనుగోలు చేసామని పెద్ద మొత్తములో సొమ్మును వెచ్చించి ఇళ్ళ నిర్మాణము చేసుకొన్నామని అకస్మాత్తుగా ఇళ్ళు తొలగించుట వలన తీవ్రంగా నష్టపోయామనీ, ఆర్థికంగా వెనుకబడినవారమని, మానసికంగా వారి కుటుంబ సభ్యులు వేదన చెందామని ప్రస్తుతం కొత్తగా ఇండ్లు కొనుగోలు చేయలేని పరిస్థితులలో ఉన్నామని తమ సంపాదన అంతటిని తొలగించబడిన ఇళ్ళ నిర్మాణము కొరకు వెచ్చించడం జరిగినదని తెలియజేసి JNNURM స్కీమ్ క్రింద ఇళ్ళతోపాటుగా టి.డి.ఆర్. బాండ్లు యిప్పించవలసినదిగా కోరియున్నారు.

టి.డి.ఆర్. బాండ్లు మంజూరు చేయుటకు జి.ఓ.ఎం.ఎస్. నెం.168 ఎం.ఏ. డిపార్టుమెంట్, ది.07-04-2012 ప్రకారము సదరు స్థలము రిజిస్టర్డు భూమిగా వుండవలయును. కానీ స్థల యజమానులు గృహ నిర్మాణము చేసుకున్న స్థలము పట్టా ద్వారా పొందిన ప్రభుత్వ స్థలమై వున్నది. కావున, సదరు స్థల యజమానులకు టి.డి.ఆర్. బాండ్లు మంజూరు చేయుటకు జి.ఓ.ఎం.ఎస్. నెం.168 ఎం.ఏ. డిపార్టుమెంట్, ది.07-04-2012 ప్రకారము అవకాశము లేదు, కేవలం వారి అర్హత ప్రకారం JNNURM స్కీమ్ క్రింద ఇళ్ళను మంజూరు చేయుటకు మాత్రమే అవకాశము కలదు.

కావున, స్థల యజమానులకు టి.డి.ఆర్. బాండ్లు కౌన్సిల్ ద్వారా అనుమతి పొంది జారీ చేయగలమని గౌరవ హై కోర్టు వారికి తెలియజేసియున్నాము.

అందువలన సదరు స్థల యజమానులకు టి.డి.ఆర్. బాండ్లు మంజూరు చేయు అంశమును అనుమతించుటకు గౌరవ కౌన్సిల్ వారి ముందు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి7-134838/2017)

42/196- విజయవాడ నగరములో కృష్ణా పుష్కరములు ఘనంగా నిర్వహించుటకు మరియు పుష్కర స్నానమాచరించుటకు వచ్చిన యాత్రికుల సౌకర్యార్థం నగరములో చాలా అభివృద్ధి పనులు చేపట్టుట జరిగినది. అందులో భాగముగా పుష్కర ఘాట్లను అభివృద్ధిపరచుటకు భ్రమరాంబపురంలో కృష్ణలంక ప్రాంతములో ఘాట్‌ను ఏర్పాటు చేయుటలో ఆ ప్రదేశములో వున్న ఇళ్ళను తొలగించుట జరిగినది.

సదరు ప్రాంతములో తొలగించిన ఇళ్ళ సముదాయములో శ్రీమతి వి.భారతమ్మ, డోర్ నెం.41-21/61 మరియు శ్రీ పి.శివ దుర్గ ప్రకాష్, డోర్ నెం.41-21-26, భ్రమరాంబపురం, కృష్ణలంక, విజయవాడ గా గల ఇల్లు శ్రీమతి వి.భారతమ్మ యొక్క స్థల విస్తీర్ణము 86.00 చ.గజములు మరియు శ్రీ పి.శివ దుర్గ ప్రకాష్ గారి స్థల విస్తీర్ణం 88.00 చదరపు గజముల స్థలములలో గల ఇండ్లను తొలగించుట జరిగినది.

స్థల యజమానులైన శ్రీమతి వి.భారతమ్మ మరియు శ్రీ పి.శివ దుర్గ ప్రకాష్ గారలు విజయవాడ నగరపాలక సంస్థపై హై కోర్టు W.P.MP నెంబర్లు: 26822/16 & W.P. నెంబరు: 33202/2016 వారి ఇళ్ళ తొలగింపుకు వ్యతిరేకముగా దాఖలు చేసినారు. మధ్యంతర ఉత్తర్వులు పొందినారు. విజయవాడ నగరపాలక సంస్థపై కోర్టు ధిక్కారణ కేసు నమోదు అయిన సి.సి. నెంబర్లు: 1880/16.

సదరు స్థల యజమానులైన శ్రీ పి. శివ దుర్గ ప్రకాష్ గారు పట్టాదారుల నుండి కొనుగోలుచేసి రిజిస్టరు డాక్యుమెంట్ ద్వారా యాజమాన్యపు హక్కును కలిగియున్నారు. మరియు సదరు స్థలములో నిర్మాణము చేయు సమయములో విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా భవన నిర్మాణ అనుమతిని పొందియున్నారు.

మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్, హైదరాబాద్ వారి సలహాను అనుసరించి, సదరు స్థల యజమానులైన శ్రీమతి వి.భారతమ్మ మరియు శ్రీ పి. శివదుర్గ ప్రకాష్ గారలను విజయవాడ నగరపాలక సంస్థ ది.16-08-2017 చర్చల నిమిత్తము ఆహ్వానించుట జరిగినది. సదరు చర్చల యందు వారు చాలా పేదవారమని సదరు స్థలము పట్టా స్థలమని 2006వ సంవత్సరములో కొనుగోలు చేసామని పెద్ద మొత్తములో సొమ్మును వెచ్చించి ఇండ్ల నిర్మాణము చేసుకొన్నామని అకస్మాత్తుగా ఇళ్ళు తొలగించుట వలన తీవ్రంగా నష్టపోయామనీ, ఆర్థికంగా వెనుకబడినవారమని, మానసికంగా వారి కుటుంబ సభ్యులు వేదన చెందామని ప్రస్తుతం కొత్తగా ఇండ్లు కొనుగోలు చేయలేని పరిస్థితులలో ఉన్నామని తమ సంపాదన అంతటిని తొలగించబడిన ఇళ్ళ నిర్మాణము కొరకు వెచ్చించడం జరిగినదని తెలియజేసి JNNURM స్కీమ్ క్రింద ఇళ్ళతోపాటుగా టి.డి.ఆర్. బాండ్లు యిప్పించవలసినదిగా కోరియున్నారు.

టి.డి.ఆర్. బాండ్లు మంజూరు చేయుటకు జి.ఓ.ఎం.ఎస్. నెం.168 ఎం.ఏ. డిపార్టుమెంట్, ది.07-04-2012 ప్రకారము సదరు స్థలము రిజిస్టర్డు భూమిగా వుండవలయును. కానీ స్థల యజమానులు గృహ నిర్మాణము చేసుకున్న స్థలము పట్టా ద్వారా పొందిన ప్రభుత్వ స్థలమై వున్నది. కావున, సదరు స్థల యజమానులకు టి.డి.ఆర్. బాండ్లు మంజూరు చేయుటకు జి.ఓ.ఎం.ఎస్. నెం.168 ఎం.ఏ. డిపార్టుమెంట్, ది.07-04-2012 ప్రకారము అవకాశము లేదు, కేవలం వారి అర్హత ప్రకారం JNNURM స్కీమ్ క్రింద ఇళ్ళను మంజూరు చేయుటకు మాత్రమే అవకాశము కలదు.

కావున, స్థల యజమానులకు టి.డి.ఆర్. బాండ్లు కౌన్సిల్ ద్వారా అనుమతి పొంది జారీ చేయగలమని గౌరవ హై కోర్టు వారికి తెలియజేసియున్నాము.

అందువలన సదరు స్థల యజమానులకు టి.డి.ఆర్. బాండ్లు మంజూరు చేయు అంశమును అనుమతించుటకు గౌరవ కౌన్సిల్ వారి ముందు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి7-134838/2017)

43/197- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వున్న ఎన్.టి.ఎస్. నెం.420 ప్రస్తుతము వున్న స్టేట్ గెస్ట్ హౌస్, డి.ఐ.జి. ఆఫీసు నందు ప్రభుత్వము వారు "విజయవాడ సిటీ స్క్వేర్ ప్రాజెక్టు" బహుళ ప్రయోజనముల కొరకై అనగా వినోదం మరియు వాణిజ్య ప్రయోజనముల కొరకు బహుళ అంతస్తుల నిర్మాణము చేపట్టుటకు ప్రభుత్వము వారు ది.14-03-2017న ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంటు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ & ఇన్వెస్ట్‌మెంట్ ఆఫ్ డెవలప్‌మెంట్ గారి ఛాంబరు నందు ప్రభుత్వ అధికారులు మరియు వివిధ శాఖాధిపతులతో కలిసి తీర్మానించుట జరిగినది.

నీటి పారుదల శాఖ వారి ఆధీనములో వున్న భూమిని విజయవాడ సిటీ స్క్వేర్ ప్రాజెక్టు అభివృద్ధి కొరకు విజయవాడ నగరపాలక సంస్థకు సదరు భూ సేకరణలను బదిలీ చేయాలని కమిటీ వారు నిర్ణయించినారు. అందుపై సత్వరమే తదుపరి చర్యలు తీసుకొనవలసినదిగా కమిటీ వారు నిర్ణయించినారు.

దీనిపై కమిటీ వారి సూచనల ప్రకారము కలెక్టరు గారి ఆదేశముల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ సదరు స్థల యాజమాన్యముపై పూర్తి బాధ్యత స్వీకరించి సంబంధిత అంగీకార పత్రముపై సంతకము చేయుటలో కూడా బాధ్యత వహించవలసినదిగా కమిటీ వారు నిర్ణయించినారు.

సదరు మీటింగ్ నందు సదరు స్థలము కొంత పార్టు ప్రస్తుతము వినియోగములో వున్న స్టేట్ గెస్ట్ హౌస్, డి.ఐ.జి.లను అన్ని కార్యాలయాలను ప్రత్యామ్నాయ స్థలములకు తరలించి బహుళ అంతస్థుల నిర్మాణము చేపట్టుటకు ప్రభుత్వము ఆమోదించిన అభివృద్ధి పరచు సంస్థల వారికి భూమిని అప్పగించవలసివున్నదని తెలియజేసియున్నారు.

సదరు భూమి మొత్తము సర్వే రికార్డుల ప్రకారము ఎన్.టి.ఎస్. నెం.418, 419 & 420లో మొత్తము ఎకర 26.00 (పార్సెల్ "ఎ" గా ఎకర 20.00 సెంట్లు రోడ్డుతో సహా + పార్సెల్ "బి" ఎకర 06.00 సెంట్లు) గా వుండి ప్రభుత్వము వారు ఆమోదించిన జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను జి.ఓ.ఎం.ఎస్. నెం.674 ఎం.ఏ., తేది: 29-12-2006 ప్రకారము పార్సెల్ "ఎ" రిక్రియేషన్ జోన్ (PG) గాను, పార్సెల్ "బి" పబ్లిక్ & సెమీ పబ్లిక్ వినియోగ జోన్‌గా వున్నది.

ప్రాజెక్టులో భాగముగా ప్రతిపాదిత పార్సెల్ "ఎ" మరియు పార్సెల్ "బి" కి మధ్య 60'-00" అడుగుల ZDP రోడ్డు కలిగి వున్నది. సదరు రోడ్డు ప్రతిపాదిత పార్సెల్ "ఎ" నందు సిటీ స్క్వేర్‌కు పార్సెల్ "బి" కమర్షియల్ జోనులో మధ్య భాగములో ఉన్నందున అంతర్భాగ రద్దీకి అంతరాయముగా ఉండును. సదరు రోడ్డుకు తూర్పు 80'-00" అడుగుల డోర్నకల్ రోడ్డు దక్షిణం వైపు స్వరాజ్య మైదాన స్థలము, పడమర వైపున 60'-00" అడుగుల

రామచంద్రరావు రోడ్డు, ఉత్తరం వైపు స్టేట్ గెస్ట్ హౌస్ హద్దుల మధ్య గల ఎకర 1.13 సెంట్లు రోడ్డు హద్దులుగా కలిగివున్నవి. మరియు ఈ రోడ్డు పడమర వైపు అంతమై ఉన్నందున, ఉత్తరం వైపున ఈ రోడ్డుకు సమాంతరముగా 15 మీటర్ల దూరములో 60'-00" అడుగుల గోపాలరెడ్డి రోడ్డు ఉన్నందున ట్రాఫిక్ దృష్ట్యా అవసరము లేనందున సదరు ప్రతిపాదిత పార్సెల్ "ఎ" మరియు పార్సెల్ "బి" అయిన కమర్షియల్ జోన్‌కు నాలుగు ప్రక్కల అనుకూలముగా రోడ్లు ఉన్నందున ఈ రోడ్డు ఎకర 1.13 సెంట్లు రోడ్డును తొలగించుచూ సదరు స్థలమును మిశ్రమ భూ వినియోగముగా మార్పు చేయుటకు అనుమతి పొందవలసివున్నది.

<u>ప్రతిపాదిత సిటీ స్క్వేర్ భూమి వివరములు</u>

| వరుస నెం. | సర్వే నెం. | అందు బాటులో వున్న స్థల విస్తీర్ణం | స్థల యాజమాన్యం | పార్సెల్ పార్టు | జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను ప్రకారం వున్న భూమి | | భూ వినియోగ మార్పిడి చేయవలసి నది |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | ప్రసుతము వాడుకలో వున్న భూ వినియోగము | స్థల విస్తీర్ణం (ఎకరము లలో) | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | NTS No.420 | 1.13 | 60'-00" అడుగుల రోడ్డు | In Between Parcel "A" & Parcel "B" | ZDP Road | 1.13 | బహుళ ఉపయోగ జోన్‌గా మార్చవలసి వున్నది. |

కావున, 60'-00" అడుగుల రోడ్డును తొలగించి సదరు స్థలమును మిశ్రమ వినియోగ భూమిగా మార్పు చేయవలసి వున్నది. సదరు అంశముపై సి.ఆర్.డి.ఏ. వారి అనుమతి పొందుటకు విజయవాడ నగరపాలక సంస్థ తగు నిర్ణయము తీసుకొనవలసియున్నది.

కావున, పై అంశముపై గౌరవ కౌన్సిల్ వారి నిర్ణయము తీసుకొనుటకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G2-111962/2017)

44/198- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వున్న NTS No.420 ప్రస్తుతం వున్న స్టేట్ గెస్ట్ హౌస్, డి.ఐ.జి. ఆఫీసు నందు ప్రభుత్వం వారు "విజయవాడ సిటీ స్క్వేర్ ప్రాజెక్టు" బహుళ ప్రయోజనముల కొరకై అనగా వినోదం మరియు వాణిజ్య ప్రయోజనముల కొరకు బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టుటకు ప్రభుత్వం వారు ది.14-03-2017న ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంటు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ & ఇన్‌వెస్ట్‌మెంట్ గారి ఛాంబరు నందు ప్రభుత్వ అధికారులు మరియు వివిధ శాఖాధిపతులతో కలిసి తీర్మానించుట జరిగినది.

నీటి పారుదల శాఖ వారి ఆధీనములో వున్న భూమిని విజయవాడ సిటీ స్క్వేర్ ప్రాజెక్టు అభివృద్ధి కొరకు విజయవాడ నగరపాలక సంస్థకు సదరు భూ సేకరణ బదిలీ చేయాలని కమిటీవారు నిర్ణయించినారు. అందుపై సత్వరమే తదుపరి చర్యలు తీసుకొనవలసినదిగా కమిటీవారు నిర్ణయించినారు.

దీనిపై కమిటీవారి సూచనల ప్రకారం కలెక్టరుగారి ఆదేశముల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ సదరు స్థల యాజమాన్యముపై పూర్తి బాధ్యత స్వీకరించి సంబంధిత అంగీకార పత్రంపై సంతకం చేయుటలో కూడా బాధ్యత వహించవలసినదిగా కమిటీవారు నిర్ణయించినారు.

సదరు మీటింగు నందు సదరు స్థలం కొంత పార్టు ప్రస్తుతం వినియోగములో వున్న స్టేట్ గెస్ట్ హౌస్, డి.ఐ.జి. ఆఫీసులను అన్ని కార్యాలయాలను ప్రత్యామ్నాయ స్థలములకు తరలించి బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టుటకు ప్రభుత్వం ఆమోదించిన అభివృద్ధి పరచు సంస్థల వారికి భూమిని అప్పగించవలసివున్నదని తెలియచేసియున్నారు.

సదరు భూమి మొత్తం సర్వే రికార్డుల ప్రకారం NTS No.418, 419 & 420 లో మొత్తము ఎకర 26.00 (పార్సెల్ "ఏ" గా ఎకర 20.00 సెంట్లు రోడ్డుతో సహా + పార్సెల్ "బి" ఎకర 06.00 సెంట్లు) గా వుండి ప్రభుత్వం వారు ఆమోదించిన జోనల్ డెవలప్మెంట్ ప్లాను G.O.Ms.No.674 MA, dt.29-12-2006 ప్రకారం పార్సెల్ "ఏ" రిక్రియేషన్ జోన్ (PG) గాను పార్సెల్ "బి" పబ్లిక్ & సెమీ పబ్లిక్ వినియోగ జోన్‌గా వున్నది.

ప్రాజెక్టులో భాగంగా ప్రతిపాదిత పార్సెల్ "బి" స్థలమునకు తూర్పు వైపున 80'-00" అడుగుల డోర్నకల్ రోడ్డు, దక్షిణం వైపున 60'-00" అడుగల ZDP రోడ్డు, పడమర వైపున 60'-00" అడుగుల రామచంద్రారావు రోడ్డు, ఉత్తరం వైపున 60'-00" అడుగుల గోపాలరెడ్డి రోడ్డుగా హద్దులు కలిగి వున్నవి. సదరు ఈ హద్దుల మధ్య గల స్థలం విజయవాడ జోనల్ డెవలప్మెంట్ ప్లాను ప్రకారం భూ వినియోగం (పార్సెల్ "బి" ఎకర 6.00 సెంట్లు) పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ జోన్‌గా వున్నది.

<u>ప్రతిపాదిత సిటీ స్క్వేర్ భూమి వివరములు (పార్సెల్ "బి")</u>

| వరుస నెం. | సర్వే నెం. | అందుబాటులో వున్న స్థల విస్తీర్ణం | స్థల యజమాన్యం | జోనల్ డెవలప్మెంట్ ప్లాను ప్రకారం వున్న భూమి | | | భూ వినియోగ మార్పిడి చేయవలసినది |
|---|---|---|---|---|---|---|---|
| | | | | పార్సెల్ పార్టు | ప్రసుతం వాడుకలో వున్న భూ వినియోగం | స్థల విస్తీర్ణం (ఎకర లలో) | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | NTS No.420 | 6.00 | State Guest House | Parcel "B" | పబ్లిక్ & సెమీ పబ్లిక్ జోన్ | 6.00 | బహుళ ఉపయోగ జోన్‌గా మార్చవలసి వున్నది. |

కావున, ప్రతిపాదిత స్థలములో పార్సెల్ "బి" గా వున్న స్థలం పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ జోనుగా ఉన్నందున సిటీ స్క్వేర్ నిర్మాణం కొరకు సదరు భూమిని మిశ్రమ వినియోగ భూమిగా మార్పు చేయవలసి వున్నది. సదరు అంశముపై CRDA వారి అనుమతి పొందుటకు విజయవాడ నగరపాలక సంస్థ తగు నిర్ణయం తీసుకొనవలసి యున్నది.

కావున, పై అంశముపై గౌరవ కౌన్సిల్ వారి నిర్ణయము తీసుకొనుటకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G2-111962/2017)

45/199- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనలో విజయవాడ సమీపములో అమరావతి నగరము రాజధానిగా ఏర్పడినందున విజయవాడ నగరములో పలు ప్రధాన ప్రభుత్వ కార్యాలయములు ఏర్పాటు చేసినందున మరియు ఇతర ప్రాంతాల నుండి వ్యాపార, విద్య, ఆరోగ్య, పర్యాటక మొదలగు అవసరాల నిమిత్తము ఎక్కువగా ప్రజలు సందర్శించుట జరుగుచున్నది.

విజయవాడలో మహాత్మాగాంధీ రోడ్డు నుండి కారల్ మార్క్సు రోడ్డును కలుపుతూ ప్రధాన కూడలి అయిన స్వరాజ్య మైదానం వద్ద ZDP ప్రకారం 80'-00" అడుగుల వెడల్పు గల డోర్నకల్ రోడ్డుకు చుట్టు ప్రక్కల ప్రాంతములో పలు హాస్పటళ్ళు, ప్రభుత్వ

కార్యాలయములు ఉన్నందున అక్కడికి వచ్చు ప్రజలు తీవ్ర ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొనుచున్నారు.

ప్రభుత్వము ఆమోదించిన జోనల్ డెవలప్మెంట్ ప్లాను జి.ఓ.ఎం.ఎస్. నెం.674 ఎం.ఏ., & యు.డి., ది.29-12-2006 ప్రకారము ఉన్నటువంటి దక్షిణము నుండి ఉత్తరము వైపుకు పోవు 80'-00" అడుగుల రోడ్డును (మహాత్మాగాంధీ రోడ్డు నుండి కారల్ మార్క్స్ రోడ్డును కలుపుతూ ఉన్న రోడ్డు) ట్రాఫిక్ దృష్ట్యా 100'-00" రోడ్డుగా విస్తరించవలసి వున్నది.

సదరు రోడ్డును విస్తరించుటకు జోనల్ డెవలప్మెంట్ ప్లాను నందు 80'-00" అడుగుల వెడల్పు గల డోర్నకల్ రోడ్డును మహాత్మా గాంధీ రోడ్డు నుండి కారల్ మార్క్స్ రోడ్డును కలుపుతూ 100'-00" రోడ్డుగా వెడల్పు చేయుటకు సి.ఆర్.డి.ఏ. వారి అనుమతి పొందవలసి వున్నది.

సదరు అంశముపై సి.ఆర్.డి.ఏ. వారి అనుమతి పొందుటకు విజయవాడ నగరపాలక సంస్థ తగు నిర్ణయము తీసుకొనవలసి యున్నది.

కావున, పై అంశముపై గౌరవ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచడమైనది.

(ఆర్.సి.జి2-111962/2017)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

46/200 - విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో వున్న కృష్ణా నదీ తీరము నందు ప్రభుత్వము వారు “నదీ తీర ప్రాంత అభివృద్ధి” ప్రాజెక్టుగా యాత్రికులకు పర్యాటక స్థలముగా అభివృద్ధి చేయుటకుగాను గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ది.30-08-2017 న సెక్రటేరియట్ లో బ్లాకు నెం.1, వెలగపూడి నందు పుర పరిపాలనా మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు మరియు ఉన్నతాధికారులతో రాజీవ్ గాంధీ రీ డెవలప్మెంట్ ప్రాజెక్టు గురించి సమీక్షా సమావేశము నిర్వహించియున్నారు.

సదరు సమావేశములో రాజీవ్ గాంధీ రీ డెవలప్మెంట్ ప్రాజెక్టుపై వివిధ శాఖల వారు తీసుకొనవలసిన చర్యలను పేర్కొనుచు అందులో భాగముగా విజయవాడ నగర పాలక సంస్థ జోనల్ డెవలప్మెంట్ ప్లాను ప్రకారము భూ వినియోగ మార్పిడి చేయు అంశముపై ది.11-09-2017 నాటికి గౌరవ కౌన్సిల్ వారి అనుమతి పొందిన తీర్మానమును ఎ.పి. సి.ఆర్.డి.ఏ వారికి భూ వినియోగ మార్పిడి చేయుటకు సమర్పించవలసినదిగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఆదేశించియున్నారు.

సదరు ప్రాంతమును వినోద మరియు వాణిజ్య సముదాయములతో కూడిన పర్యాటక స్థలముగా అభివృద్ధిపరచుటకు గాను కృష్ణా నదీ తీరము వెంబడి మరియు కృష్ణా కెనాల్ కు గల మధ్య గల ప్రాంతములో పాదచారులకు, ద్విచక్ర వాహన దారులకు ఆహ్లాదకరమైన పచ్చదనముతో కూడిన రహదారిని కృష్ణా నదీ తీరము వెంట పవిత్ర నదీ సంగమము నుండి, పున్నమి ఘాట్, కనకదుర్గ గుడి, కృష్ణవేణి ఘాట్, ప్రకాశం బ్యారేజి, రాజీవ్ గాంధీ పార్కులను కలుపుతూ పచ్చదనముతో కూడిన రహదారి-1 గాను మరియు ఏలూరు కాలువ వెంబడి గవర్నమెంట్ హాస్పటల్ (పాతది), రైల్వే స్టేషన్ వరకు కలుపుతూ పచ్చదనముతో కూడిన రహదారి-2 గాను బందరు కాలువ ఒడ్డు వెంబడి రాజీవ్ గాంధీ పార్కు నుండి పండిట్ నెహ్రు బస్ టెర్మినల్, కృష్ణలంక మరియు వారధి జంక్షన్లను కలుపుతూ పచ్చదనముతో కూడిన రహదారి-3 గాను ప్రతిష్ఠాత్మకముగా నదీ తీర మరియు కాలువ ఒడ్డు ప్రాంతములను అభివృద్ధి చేయుటకు అమరావతీ డెవలప్మెంట్ కార్పోరేషన్ వారు ఒక బృహత్తర ప్రణాళికను ప్రతిపాదించినారు.

సదరు ప్రణాళికలో భాగంగా పచ్చదనముతో కూడిన 3 రహదారుల కూడలి ప్రాంతమైన విజయవాడ నగరపాలక సంస్థ, సబ్ స్టేషన్, రాజీవ్ గాంధీ పార్కు మరియు హోల్ సేల్ ఫ్లవర్ మార్కెట్, హోల్ సేల్ వెజిటబుల్ మార్కెట్టుగా గల స్థలము నందు రిటైల్ మాల్, ఎగ్జిబిషన్ హాల్, కన్వెన్షన్ సెంటరు మొదలగునవి ఏర్పాటు చేయుటకు సదరు ప్రణాళికలో ప్రతిపాదించబడినది.

ప్రణాళికలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థకు పశ్చిమ భాగమున ఖాళీగా ఉన్న ఎకర.1.50 సెంట్లు స్థలములో బహుళ అంతస్తుల భవనము మరియు పచ్చదనముతో కూడిన రహదారులు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వము వారు ఆమోదించిన జోనల్ డెవలప్మెంట్ ప్లాను జి.ఓ.ఎం.ఎస్. నెం.674 ఎం.ఎ.,

ది. 29-12-2006 నందు భూ వినియోగమును ఈ క్రింది విధముగా మార్పు చేయవలసి వున్నది.

| వ రు స నెం | సర్వే నెం. | స్థల విస్తీర్ణము | యాజ మాన్య ము | ప్రస్తుతము ప్రతిపాదిత నిర్మాణము | జోనల్ డెవలప్మెంట్ ప్లాను ప్రకారము భూ వినియోగము | | అవసరమైన భూ వినియోగ మార్పిడి |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | భూ వినియోగము | విస్తీర్ణము (ఎకరము లలో ) | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | W-6, B-4, NTS NO 360 Part | 1.50 | PWD | 1) Convention centre & other purpose | Public & Semi Public | 1.50 | Mixed land use |
| 2 | W-6, B-4, NTS NO 358 Part | 1.40 | PWD | Green Corridor | Public & Semi Public | 1.40 | Recreation use |
| | TOTAL | 2.90 | | | | 2.90 | |

కావున ప్రతిపాదిత స్థలములో పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ భూ వినియోగములో వున్న స్థలమును అనగా ఎకర. 2.90 సెంట్లు స్థలమును ప్రజా ప్రయోజనముల కొరకు పై పట్టిక లో చూపిన విధముగా ఎకర.1.50 సెంట్లు మిశ్రమ భూ వినియోగముగాను మరియు ఎకర. 1.40 సెంట్లు రిక్రియేషనల్ గా భూ వినియోగ మార్పిడి చేయు **అంశముపై మరియు ప్రత్యేక జోనింగ్ రెగ్యులేషన్స్/భవన నిర్మాణ నిబంధనలపై అవసరమైన మార్పులు కొరకు తదుపరి చర్యలు తీసుకొను నిమిత్తము ఎ.పి. సి.ఆర్.డి.ఏ మరియు పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ వారికి పంపుటకు విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ వారు తగు నిర్ణయము తీసుకొనవలసి యున్నది.**

**కావున పై అంశమును ఆమోదించుటకు గౌరవకౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.**

**(ఆర్.సి.జి1. 118246/2017)**

47/201 - విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో వున్న కృష్ణా నదీ తీరము నందు ప్రభుత్వము వారు "నదీ తీర ప్రాంత అభివృద్ధి" ప్రాజెక్టుగా యాత్రికులకు పర్యాటక స్థలముగా అభివృద్ధి చేయుటకుగాను గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ది. 30-08-2017 న సెక్రటేరియట్ లో బ్లాకు నెం.1, వెలగపూడి నందు పుర పరిపాలనా మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు మరియు ఉన్నతాధికారులతో రాజీవ్ గాంధీ రీ డెవలప్మెంట్ ప్రాజెక్టు గురించి సమీక్షా సమావేశము నిర్వహించియున్నారు.

సదరు సమావేశములో రాజీవ్ గాంధీ రీ డెవలప్మెంట్ ప్రాజెక్టుపై వివిధ శాఖల వారు తీసుకొనవలసిన చర్యలను పేర్కొనుచు అందులో భాగముగా విజయవాడ నగరపాలక సంస్థ జోనల్ డెవలప్మెంట్ ప్లాను ప్రకారము భూ వినియోగ మార్పిడి చేయు అంశముపై ది.11-09-2017 నాటికి గౌరవ కౌన్సిల్ వారి అనుమతి పొందిన తీర్మానమును ఎ.పి. సి.ఆర్.డి.ఏ వారికి భూ వినియోగ మార్పిడి చేయుటకు సమర్పించవలసినదిగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఆదేశించియున్నారు.

సదరు ప్రాంతమును వినోద మరియు వాణిజ్య సముదాయములతో కూడిన పర్యాటక స్థలముగా అభివృద్ధిపరచుటకు గాను కృష్ణా నదీ తీరము వెంబడి మరియు కృష్ణా కెనాల్ కు గల మధ్య గల ప్రాంతములో పాదచారులకు, ద్విచక్ర వాహనదారులకు ఆహ్లాదకరమైన పచ్చదనముతో కూడిన రహదారిని కృష్ణా నదీ తీరము వెంట పవిత్ర నదీ సంగమము నుండి, పున్నమి ఘాట్, కనకదుర్గ గుడి, కృష్ణవేణి ఘాట్, ప్రకాశం బ్యారేజి, రాజీవ్ గాంధీ పార్కులను కలుపుతూ పచ్చదనముతో కూడిన రహదారి-1 గాను మరియు ఏలూరు

కాలువ వెంబడి గవర్నమెంట్ హాస్పటల్ (పాతది), రైల్వే స్టేషన్ వరకు కలుపుతూ పచ్చదనముతో కూడిన రహదారి-2 గాను బందరు కాలువ ఒడ్డు వెంబడి రాజీవ్ గాంధీ పార్కు నుండి పండిట్ నెహ్రూ బస్ టెర్మినల్, కృష్ణలంక మరియు వారధి జంక్షన్ కలుపుతూ పచ్చదనముతో కూడిన రహదారి-3 గాను ప్రతిష్టాత్మకముగా నదీ తీర మరియు కాలువ ఒడ్డు ప్రాంతములను అభివృద్ధి చేయుటకు అమరావతీ డెవలప్మెంట్ కార్పోరేషన్ వారు ఒక బృహత్తర ప్రణాళికను ప్రతిపాదించినారు.

సదరు ప్రణాళికలో భాగంగా పచ్చదనముతో కూడిన 3 రహదారుల కూడలి ప్రాంతమైన విజయవాడ నగర పాలక సంస్థ, సబ్ స్టేషన్, రాజీవ్ గాంధీ పార్కు మరియు హోల్ సేల్ ఫ్లవర్ మార్కెట్, హోల్ సేల్ వెజిటబుల్ మార్కెట్టుగా గల స్థలము నందు రిటైల్ మాల్, ఎగ్జిబిషన్ హాల్, కన్వెన్షన్ సెంటరు మొదలగునవి ఏర్పాటు చేయుటకు సదరు ప్రణాళికలో ప్రతిపాదించబడినది.

ప్రణాళికలో భాగంగా విజయవాడ నగర పాలక సంస్థ కార్యాలయము, విద్యుత్ సబ్ స్టేషన్ స్థలముగా వున్న ఎకర.5.26 సెంట్లు స్థలములో బహుళ అంతస్తుల భవనము మరియు పచ్చదనముతో కూడిన రహదారులు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వము వారు ఆమోదించిన జోనల్ డెవలప్మెంట్ ప్లాను జి.ఓ.ఎం.ఎస్.నెం. 674 ఎం.ఎ., ది. 29-12-2006 నందు భూ వినియోగమును ఈ క్రింది విధముగా మార్పు చేయవలసి వున్నది.

| వ రు స నెం | సర్వే నెం | స్థల విస్తీర్ణము | యాజ మాన్య ము | ప్రస్తుతము ప్రతిపాదిత నిర్మాణము | జోనల్ డెవలప్మెంట్ ప్లాను ప్రకారము భూ వినియోగము | | అవసరమైన భూ వినియోగ మార్పిడి |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | భూ వినియోగము | విస్తీర్ణము (ఎకరములలో) | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | W-7,B-9, NTS NO 285/A1 Part | 2.58 | VMC | 3.Retail Mall part (0.45) 16. Office building with GF+2 High street Retail (0.53)Total 0.98 | Public & Semi Public | 0.98 | Mixed land use |
| 2 | W-7,B-9, NTS NO 286/B1 Part | 0.06 | | Existing New Building & council Hall 0.82 | Public & Semi Public | 0.82 | ---- |
| 3 | W-7,B-9, NTS NO 285/B2 Part | 0.58 | | Greenery | Public & Semi Public | 1.42 | Mixed land use |
| | Total | 3.22 | | | | | |
| 4 | W-7,B-9, NTS NO 285/B2 Part | 1.14 | sub station | Land Scape | Public & Semi Public | 1.14 | Mixed land use |
| | | 4.36 | | | | 4.36 | |
| 5 | W-7,B-9, NTS NO 284 Part | 0.90 | PWD | Green route, Exhibition Garden | Recreational use | 0.90 | ------ |
| | TOTAL | 5.26 | | | | 5.26 | |

పై పట్టిక లో చూపిన ప్రతిపాదిత స్థలములో పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ భూ వినియోగములో వున్న స్థలములో ఎకర. 4.36 సెంట్లు స్థలము నందు ప్రస్తుతము వున్న కౌన్సిల్ హాలు మరియు కొత్తగా

నిర్మించుచున్న భవన స్థలము పెరశి ఎకర.0.82 సెంట్లు మినహాయించగా మిగిలిన ఎకర.3.54 సెంట్ల స్థలమును మిశ్రమ భూ వినియోగ మార్పిడి చేయు **అంశముపై మరియు ప్రత్యేక జోనింగ్ రెగ్యులేషన్స్/భవన నిర్మాణ నిబంధనలపై అవసరమైన మార్పులు కొరకు తదుపరి చర్యలు తీసుకొను నిమిత్తము ఎ.పి. సి.ఆర్.డి.ఏ మరియు పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ వారికి పంపుటకు విజయవాడ నగర పాలక సంస్థ కౌన్సిల్ వారు తగు నిర్ణయము తీసుకొనవలసి యున్నది.**

**కావున పై అంశమును ఆమోదించుటకు గౌరవకౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.**

**(ఆర్.సి. జి1. 118246/2017)**

48/202 - విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో వున్న కృష్ణా నదీ తీరము నందు ప్రభుత్వము వారు "నదీ తీర ప్రాంత అభివృద్ధి" ప్రాజెక్టుగా యాత్రికులకు పర్యాటక స్థలముగా అభివృద్ధి చేయుటకుగాను గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ది. 30-08-2017 న సెక్రటేరియట్ లో బ్లాకు నెం.1, వెలగపూడి నందు పుర పరిపాలనా మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు మరియు ఉన్నతాధికారులతో రాజీవ్ గాంధీ రీ డెవలప్మెంట్ ప్రాజెక్టు గురించి సమీక్షా సమావేశము నిర్వహించియున్నారు.

సదరు సమావేశములో రాజీవ్ గాంధీ రీ డెవలప్మెంట్ ప్రాజెక్టుపై వివిధ శాఖల వారు తీసుకొనవలసిన చర్యలను పేర్కొనుచు అందులో భాగముగా విజయవాడ నగరపాలక సంస్థ జోనల్ డెవలప్మెంట్ ప్లాను ప్రకారము భూ వినియోగ మార్పిడి చేయు అంశముపై ది.11-09-2017 నాటికి గౌరవ కౌన్సిల్ వారి అనుమతి పొందిన తీర్మానమును ఎ.పి. సి.ఆర్.డి.ఏ వారికి భూ వినియోగ మార్పిడి చేయుటకు సమర్పించవలసినదిగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఆదేశించియున్నారు.

సదరు ప్రాంతమును వినోద మరియు వాణిజ్య సముదాయములతో కూడిన పర్యాటక స్థలముగా అభివృద్ధిపరచుటకు గాను కృష్ణా నదీ తీరము వెంబడి మరియు కృష్ణా కెనాల్ కు గల మధ్య గల ప్రాంతములో పాదచారులకు ద్విచక్ర వాహనదారులకు ఆహ్లాదకరమైన పచ్చదనముతో కూడిన రహదారిని కృష్ణా నదీ తీరము వెంట పవిత్ర నదీ సంగమము నుండి, పున్నమి ఘాట్, కనకదుర్గ గుడి, కృష్ణవేణి ఘాట్, ప్రకాశం బ్యారేజి, రాజీవ్ గాంధీ పార్కులను కలుపుతూ పచ్చదనముతో కూడిన రహదారి-1 గాను మరియు ఏలూరు కాలువ వెంబడి గవర్నమెంట్ హాస్పటల్ (పాతది), రైల్వే స్టేషన్ వరకు కలుపుతూ పచ్చదనముతో కూడిన రహదారి-2 గాను బందరు కాలువ ఒడ్డు వెంబడి రాజీవ్ గాంధీ పార్కు నుండి పండిట్ నెహ్రూ బస్ టెర్మినల్, కృష్ణలంక మరియు వారధి జంక్షన్ కలుపుతూ పచ్చదనముతో కూడిన రహదారి-3 గాను ప్రతిష్టాత్మకముగా నదీ తీర మరియు కాలువ ఒడ్డు ప్రాంతములను అభివృద్ధి చేయుటకు అమరావతీ డెవలప్మెంట్ కార్పోరేషన్ వారు ఒక బృహత్తర ప్రణాళికను ప్రతిపాదించినారు.

సదరు ప్రణాళికలో భాగంగా పచ్చదనముతో కూడిన 3 రహదారుల కూడలి ప్రాంతమైన విజయవాడ నగర పాలక సంస్థ, సబ్ స్టేషన్, రాజీవ్ గాంధీ పార్కు మరియు హోల్ సేల్ ఫ్లవర్ మార్కెట్, హోల్ సేల్ వెజిటబుల్ మార్కెట్టుగా గల స్థలము నందు రిటైల్ మాల్, ఎగ్జిబిషన్ హాల్, కన్వెన్షన్ సెంటరు మొదలగునవి ఏర్పాటు చేయుటకు సదరు ప్రణాళికలో ప్రతిపాదించబడినది.

ప్రణాళికలో భాగంగా రాజీవ్ గాంధీ పార్కు స్థలముగా వున్న ఎకర. 9.01 సెంట్లు స్థలములో బహుళ అంతస్తుల భవనము మరియు పచ్చదనముతో కూడిన రహదారులు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వము వారు ఆమోదించిన జోనల్ డెవలప్మెంట్ ప్లాను జి.ఓ.ఎం.ఎస్. నెం.674 ఎం.ఎ., ది. 29-12-2006 నందు భూ

వినియోగమును ఈ క్రింది విధముగా మార్పు చేయవలసి వున్నది.

| వ రు స నెం | సర్వే నెం. | స్థల విస్తీర్ణము | యాజ మాన్య ము | ప్రస్తుతము ప్రతిపాదిత నిర్మాణము | జోనల్ డెవలప్మెంట్ ప్లాను ప్రకారము భూ వినియోగము | | అవసరమైన భూ వినియోగ మార్పిడి |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | భూ వినియోగము | విస్తీర్ణము (ఎకరములలో) | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | W-7, B-9, NTS NO 286/B1 Part | 2.30 | VMC | 5)Exhibition hall part, (0.14)<br>3) Retail Mall -1 part, (0.35)<br>10) 4 Star Hotel (0.44)<br>9) Childers amusement Multi level car park (0.20)<br>12)Retail mall -2(0.67)<br>14) 5 Star Hotel (0.50) | Recreational use | 2.30 | Mixed land use |
| 2 | W-7, B-9, NTS NO 286/B2 Part | 6.71 | | 2)Green route part(0.94)<br>11) Children park (2.25)<br>13) River route Boulevard(1.57) & Greenery | Recreational use | 6.71 | ------ |
| | TOTAL | 9.01 | | | | 9.01 | |

పై పట్టికలో చూపిన ప్రతిపాదిత స్థలములో రిక్రియేషనల్ భూ వినియోగము లో వున్న స్థలములో ఎకర. 9.01 సెంట్లు స్థలము నుండి ఎకర. 2.30 సెంట్ల స్థలమును మిశ్రమ భూ వినియోగముగా (25.86%) భూ వినియోగ మార్పిడి చేయు **అంశముపై మరియు** ప్రత్యేక **జోనింగ్ రెగ్యులేషన్స్/భవన నిర్మాణ నిబంధనలపై అవసరమైన మార్పులు కొరకు తదుపరి చర్యలు తీసుకొను నిమిత్తము ఎ.పి. సి.ఆర్.డి.ఏ మరియు పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ వారికి పంపుటకు విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ వారు తగు నిర్ణయము తీసుకొనవలసి యున్నది.**

**కావున పై అంశమును ఆమోదించుటకు గౌరవ కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.**

**(ఆర్.సి. జి1. 118246/2017)**

49/203 - విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో వున్న కృష్ణా నదీ తీరము నందు ప్రభుత్వము వారు "నదీ తీర ప్రాంత అభివృద్ధి" ప్రాజెక్టుగా యాత్రికులకు పర్యాటక స్థలముగా అభివృద్ధి చేయుటకుగాను గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ది. 30-08-2017 న సెక్రటేరియట్ లో బ్లాకు నెం.1, వెలగపూడి నందు పుర పరిపాలనా మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు మరియు ఉన్నతాధికారులతో రాజీవ్ గాంధీ రీ డెవలప్మెంట్ ప్రాజెక్టు గురించి సమీక్షా సమావేశము నిర్వహించియున్నారు.

సదరు సమావేశములో రాజీవ్ గాంధీ రీ డెవలప్మెంట్ ప్రాజెక్టుపై వివిధ శాఖల వారు తీసుకొనవలసిన చర్యలను పేర్కొనుచు అందులో భాగముగా విజయవాడ నగర పాలక సంస్థ జోనల్ డెవలప్మెంట్ ప్లాను ప్రకారము భూ వినియోగ మార్పిడి చేయు అంశముపై ది.11-09-2017 నాటికి గౌరవ కౌన్సిల్ వారి అనుమతి పొందిన తీర్మానమును ఎ.పి. సి.ఆర్.డి.ఏ వారికి భూ వినియోగ మార్పిడి చేయుటకు సమర్పించవలసినదిగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఆదేశించియున్నారు.

సదరు ప్రాంతమును వినోద మరియు వాణిజ్య సముదాయములతో కూడిన పర్యాటక స్థలముగా అభివృద్ధిపరచుటకు గాను కృష్ణా నదీ తీరము వెంబడి మరియు కృష్ణా కెనాల్ కు గల మధ్య గల ప్రాంతములో పాదచారులకు, ద్విచక్ర వాహనదారులకు ఆహ్లాదకరమైన పచ్చదనముతో కూడిన రహదారిని కృష్ణా నదీ

తీరము వెంట  పవిత్ర నదీ సంగమము నుండి పున్నమి ఘాట్, కనకదుర్గ గుడి, కృష్ణవేణి ఘాట్, ప్రకాశం బ్యారేజి, రాజీవ్ గాంధీ పార్కులను కలుపుతూ పచ్చదనముతో కూడిన రహదారి-1 గాను మరియు ఏలూరు కాలువ వెంబడి గవర్నమెంట్ హాస్పటల్ (పాతది), రైల్వే స్టేషన్ వరకు కలుపుతూ పచ్చదనముతో కూడిన రహదారి-2 గాను బందరు కాలువ ఒడ్డు వెంబడి రాజీవ్ గాంధీ పార్కు నుండి  పండిట్ నెహ్రూ బస్ టెర్మినల్, కృష్ణలంక మరియు వారధి జంక్షన్ కలుపుతూ పచ్చదనముతో కూడిన రహదారి-3 గాను  ప్రతిష్టాత్మకముగా నదీ తీర మరియు కాలువ ఒడ్డు ప్రాంతములను అభివృద్ధి చేయుటకు అమరావతీ డెవలప్మెంట్ కార్పోరేషన్ వారు ఒక బృహత్తర ప్రణాళికను ప్రతిపాదించినారు.

సదరు ప్రణాళికలో భాగంగా పచ్చదనముతో కూడిన 3 రహదారుల కూడలి ప్రాంతమైన విజయవాడ నగర పాలక సంస్థ, సబ్ స్టేషన్, రాజీవ్ గాంధీ పార్కు మరియు హోల్ సేల్ ఫ్లవర్ మార్కెట్, హోల్ సేల్ వెజిటబుల్ మార్కెట్టుగా గల స్థలము నందు రిటైల్ మాల్, ఎగ్జిబిషన్ హాల్, కన్వెన్షన్ సెంటరు మొదలగునవి ఏర్పాటు చేయుటకు సదరు ప్రణాళికలో ప్రతిపాదించబడినది.

ప్రణాళికలో భాగంగా రాజీవ్ గాంధీ పార్కు తూర్పు వైపున గల రైల్వే స్థలముగా వున్న ఎకర.3.51 సెంట్లు స్థలములో  బహుళ అంతస్తుల భవనము  మరియు పచ్చదనముతో కూడిన రహదారులు  ఏర్పాటు చేయుటకు ప్రభుత్వము వారు ఆమోదించిన జోనల్ డెవలప్మెంట్ ప్లాను జి.ఓ.ఎం.ఎస్.నెం. 674 ఎం.ఎ., ది.29-12-2006 నందు భూ వినియోగమును  ఈ క్రింది విధముగా  మార్పు చేయవలసి వున్నది.

<table>
<tr><th rowspan="2">వరుస నెం.</th><th rowspan="2">సర్వే నెం.</th><th rowspan="2">స్థల విస్తీర్ణము</th><th rowspan="2">యాజమాన్యము</th><th rowspan="2">ప్రస్తుతము ప్రతిపాదిత నిర్మాణము</th><th colspan="2">జోనల్ డెవలప్మెంట్ ప్లాను ప్రకారము భూ వినియోగము</th><th rowspan="2">అవసరమైన భూ వినియోగ మార్పిడి</th></tr>
<tr><th>భూ వినియోగము</th><th>విస్తీర్ణము (ఎకరములలో)</th></tr>
<tr><td>1</td><td>2</td><td>3</td><td>4</td><td>5</td><td>6</td><td>7</td><td>8</td></tr>
<tr><td rowspan="2">1</td><td rowspan="2">W-7,B-9, NTS NO 286/C1 Part</td><td rowspan="2">3.51</td><td rowspan="2">Railway</td><td>7) Office Building -2 with GF+2 High street Retail (0.52)<br>9) Children's amusement + Multi level Car park (0.33)</td><td rowspan="2">Recreational use<br>Ac.3.51 cents</td><td>0.85</td><td>Mixed land use</td></tr>
<tr><td>2) Green route part (0.31) & Greenery</td><td>2.66</td><td>-----</td></tr>
<tr><td></td><td>TOTAL</td><td>3.51</td><td></td><td></td><td></td><td>3.51</td><td></td></tr>
</table>

పై పట్టిక లో చూపిన  ప్రతిపాదిత స్థలములో రిక్రియేషనల్  భూ వినియోగములో వున్న స్థలములో ఎకర.3.51  సెంట్లు స్థలము నుండి ఎకర.0.85 సెంట్ల  స్థలమును మిశ్రమ భూ వినియోగముగా భూ వినియోగ మార్పిడి చేయు **అంశముపై మరియు ప్రత్యేక జోనింగ్ రెగ్యులేషన్స్/భవన నిర్మాణ నిబంధనలపై అవసరమైన మార్పులు  కొరకు తదుపరి చర్యలు తీసుకొను నిమిత్తము ఎ.పి. సి.ఆర్.డి.ఏ మరియు పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ వారికి పంపుటకు విజయవాడ నగర పాలక సంస్థ కౌన్సిల్ వారు తగు నిర్ణయము తీసుకొనవలసి యున్నది.**

**కావున పై అంశమును ఆమోదించుటకు గౌరవ కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.**

**(ఆర్.సి.  జి1. 118246/2017)**

50/204 - ప్రభుత్వం వారు జారీ చేసిన G.O.Ms.No.140, dt.11-08-2017లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మునిసిపల్ కార్పోరేషన్ ఉద్యోగులకు కరువు భత్యము 18.34% నుండి 22.008% వరకు పెంచుతూ, తేది.01-07-2016 నుండి తేది.31-08-2017 వరకు ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో జమ చేయుటకుగాను మరియు తేది.01-09-2017వ నెల జీతము నుండి నగదు రూపములో పెంచిన కరువు భత్యమును చెల్లించుటకుగాను సదరు G.O.ను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.C1-120905/15 -- E.No.18700)

51/205 - ప్రభుత్వం వారు జారీ చేసిన G.O.Ms.No.141, dt.16-08-2017 నందు పింఛనుదార్లకు పింఛనుపై చెల్లించు డియర్‌నెస్ అలవెన్సును ఈ దిగువ తెలిపిన విధముగా పెంపుదల చేయుచూ, సదరు ఉత్తర్వులు రాష్ట్రములోని అన్ని నగరపాలక సంస్థలకు వర్తింపచేయుచూ, ఉత్తర్వులను జారీ చేసినారు.

1) 2015 PRC ప్రకారం పింఛను పొందు పింఛనుదార్లకు 18.340% నుండి 22.008% వరకు పెంచుతూ,
2) 2010 PRC ప్రకారం పింఛను పొందు పింఛనుదార్లకు 93.304% నుండి 99.296% వరకు పెంచుతూ,
3) 2005 PRC ప్రకారం పింఛను పొందు పింఛనుదార్లకు 222.312% నుండి 232.674% వరకు పెంచుతూ,
4) 1999 PRC ప్రకారం పింఛను పొందు పింఛనుదార్లకు 223.314% నుండి 232.312% వరకు పెంచుతూ,

సదరు పై తెలిపిన విధముగా, డియర్‌నెస్ అలవెన్సును పెంపుదలను తేది.01-07-2016 నుండి తేది.31-08-2017 వరకు బకాయిలను పింఛనుదార్లకు సెప్టెంబరు-2017 నెలకు సంబంధించి అక్టోబరు-2017 నెలలో చెల్లించు పింఛనుతోపాటు చెల్లించవలసినదిగా ఆదేశించియున్నారు.

కావున, ప్రభుత్వం వారి ఉత్తర్వులు G.O.Ms.No.141, dt.16-08-2017 నందు సూచించినట్లు డియర్‌నెస్ అలవెన్సును విజయవాడ నగరపాలక సంస్థలోని అందరు సర్వీసు పింఛనుదార్లకు మరియు కుటుంబ పింఛనుదార్లకు వర్తింపచేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు చేయు నిమిత్తం కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-135320/2015 -- E.No.15237/2015)

52/206 - విజయవాడ నగరపాలక సంస్థ నందు స్వీపర్లు, నైట్ వాచ్‌మెన్ మరియు ఆయాలుగా, పార్ట్‌టైం కంటింజెంట్ వర్కర్లు 70 మంది మరియు ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్లు 43 మంది వివిధ స్కూల్స్ నందు పనిచేయుచున్నారు. ప్రస్తుతం పార్ట్ టైం కంటింజెంట్ వర్కర్లకు రూ.1,623/-లు మరియు ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్లకు రూ.2,600/-ల చొప్పున చెల్లించుచున్నాము.

ప్రభుత్వం వారి G.O.Ms.No.193 Finance (HR-III) Dept., dt.07-10-2016 ప్రకారం పార్ట్ టైం కంటింజెంట్ వర్కర్లకు రూ.4,000/-లు మరియు ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్లకు రూ.8,000/-లు నెలకు వేతనము చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసినారు.

ప్రస్తుతం నగరపాలక సంస్థ నందు పార్ట్ టైం కంటింజెంట్ వర్కర్లకు మరియు ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్లకు ప్రభుత్వం వారి G.O.Ms.No.193 Finance (HR-III) Dept., dt.07-10-2016 ప్రకారం వేతనములు చెల్లించుటకు ఈ క్రింది తెలిపిన విధముగా వ్యయము అగుచున్నది.

**పాత వేతనము**

| క్రమ సంఖ్య | కంటింజెంట్ వర్కర్లు | పని చేయుచున్న వారి సంఖ్య | పాత వేతనము ఒక్కొక్కరికి | నెలకు వ్యయము | సంవత్సరమునకు వ్యయము |
|---|---|---|---|---|---|
| 1 | పార్ట్ టైం కంటింజెంట్ వర్కర్లు | 70 | రూ.1,623/- | రూ.1,13,610/- | రూ.13,63,320/- |
| 2 | ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్లు | 43 | రూ.2,600/- | రూ.1,11,800/- | రూ.13,41,600/- |

**కొత్త వేతనము**

| క్రమ సంఖ్య | కంటింజెంట్ వర్కర్లు | పని చేయుచున్న వారి సంఖ్య | పాత వేతనము ఒక్కొక్కరికి | నెలకు వ్యయము | సంవత్సరమునకు వ్యయము |
|---|---|---|---|---|---|
| 1 | పార్ట్ టైం కంటింజెంట్ వర్కర్లు | 70 | రూ.4,000/- | రూ.2,80,000/- | రూ.33,60,000/- |
| 2 | ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్లు | 43 | రూ.8,000/- | రూ.3,44,000/- | రూ.41,28,000/- |

**వ్యత్యాసము**

| క్రమ సంఖ్య | కంటింజెంట్ వర్కర్లు | పని చేయుచున్న వారి సంఖ్య | పాత వేతనము ఒక్కొక్కరికి | నెలకు వ్యయము | సంవత్సరమునకు వ్యయము |
|---|---|---|---|---|---|
| 1 | పార్ట్ టైం కంటింజెంట్ వర్కర్లు | 70 | రూ.2,377/- | రూ.1,66,390/- | రూ.19,96,680/- |
| 2 | ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్లు | 43 | రూ.5,400/- | రూ.2,32,200/- | రూ.27,86,400/- |
| **మొత్తము =** | | | | **రూ.3,98,590/-** | **రూ.47,83,080/-** |

కావున, విజయవాడ నగరపాలక సంస్థ నందు G.O.Ms.No.193 Finance (HR-III) Dept., dt.07-10-2016 ప్రకారం పార్ట్ టైం కంటింజెంట్ వర్కర్లకు రూ.4,000/-ల చొప్పున మరియు ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్లకు రూ.8,000/-ల చొప్పున కొత్త వేతనములు చెల్లించుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదం కొరకు వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C6-145869/2016)

53/207- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము G.O.Ms.No.551, MA & UD (D2) Dept., dt.01-08-2017 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ నుండి ఈ ఆఫీసు లేఖ నెం.ఆర్.సి.ఎఫ్.1-1057619/2016, తేది:17-01-2017తో కౌన్సిల్ తీర్మానము నెం.82/431, తేది: 25-11-2016 మరియు కౌన్సిల్ తీర్మానము నెం.86/435, తేది: 25-11-2016 ప్రకారము ఆమోదించుచూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుటకు తీర్మానించిన విధముగా సదరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఆదేశములలో విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన 10 ఆయుర్వేద వైద్యుల పోస్టులు తాత్కాలికముగా ఔట్ సోర్సింగ్ పద్ధతిపై నియామకముపై ఉత్తర్వులు జారీ చేయడమైనది.

కావున, సదరు విషయమును కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.F1-157960/2016)

54/208- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వున్న కృష్ణానదీ తీరము నందు ప్రభుత్వం వారు "నదీ తీర ప్రాంత అభివృద్ధి" ప్రాజెక్టుగా యాత్రికులకు పర్యాటక స్థలముగా అభివృద్ధి చేయుటకుగాను గౌరవ ముఖ్యమంత్రివర్యులు ది.30-08-2017న సెక్రటేరియట్‌లో బ్లాకు నెం.1, వెలగపూడి నందు పుర పరిపాలనా మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు మరియు ఉన్నతాధికారులతో రాజీవ్‌గాంధీ రీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు గురించి సమీక్షా సమావేశము నిర్వహించియున్నారు.

సదరు సమావేశములో రాజీవ్ గాంధీ రీ-డెవలప్‌మెంట్ ప్రాజెక్టుపై వివిధ శాఖల వారు తీసుకొనవలసిన చర్యలను పేర్కొనుచు అందులో భాగముగా విజయవాడ నగరపాలక సంస్థ జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను ప్రకారం భూ వినియోగ మార్పిడి చేయు అంశముపై ది.11-09-2017 నాటికి గౌరవ కౌన్సిల్ వారి అనుమతి పొందిన తీర్మాము‌ను AP CRDA వారికి భూ వినియోగ మార్పిడి చేయుటకు సమర్పించవలసినదిగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఆదేశించియున్నారు.

సదరు ప్రాంతమును వినోద మరియు వాణిజ్య సముదాయములతో కూడిన పర్యాటక స్థలముగా అభివృద్ధిపరచుటకుగాను కృష్ణా నదీ తీరము వెంబడి మరియు కృష్ణా కెనాల్‌కు గల మధ్య గల ప్రాంతములో పాదచారులకు ద్విచక్ర వాహనదారులకు ఆహ్లాదకరమైన పచ్చదనముతో కూడిన రహదారిని కృష్ణా నదీ తీరము వెంట పవిత్ర నదీ సంగమం నుండి పున్నమి ఘాట్, కనకదుర్గ గుడి, కృష్ణవేణి ఘాట్, ప్రకాశం బ్యారేజి, రాజీవ్ గాంధీ పార్కు కలుపుతూ పచ్చదనముతో కూడిన రహదారి-1 గాను మరియు ఏలూరు కాలువ వెంబడి గవర్నమెంటు హాస్పటల్ (పాతది), రైల్వే స్టేషన్ వరకు కలుపుతూ పచ్చదనముతో కూడిన రహదారి-2 గాను, బందరు కాలువ ఒడ్డు వెంబడి రాజీవ్ గాంధీ పార్కు నుండి పండిట్ నెహ్రూ బస్ టెర్మినల్, కృష్ణలంక మరియు వారధి జంక్షన్ కలుపుతూ పచ్చదనముతో కూడిన రహదారి-3 గాను ప్రతిష్టాత్మకముగా నదీ తీర మరియు కాలువ ఒడ్డు ప్రాంతములను అభివృద్ధి చేయుటకు అమరావతీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వారు ఒక బృహత్తర ప్రణాళికను ప్రతిపాదించినారు.

సదరు ప్రణాళికలో భాగంగా పచ్చదనముతో కూడిన 3 రహదారుల కూడలి ప్రాంతమైన విజయవాడ నగరపాలక సంస్థ, సబ్-స్టేషన్, రాజీవ్ గాంధీ పార్కు మరియు హోల్‌సేల్ ఫ్లవర్ మార్కెట్, హోల్‌సేల్ వెజిటబుల్ మార్కెట్టుగా గల స్థలము నందు రిటైల్ మాల్, ఎగ్జిబిషన్ హాల్, కన్వెన్షన్ సెంటరు మొదలుగునవి ఏర్పాటు చేయుటకు సదరు ప్రణాళికలో ప్రతిపాదించబడినది.

ప్రణాళికలో భాగంగా విజయవాడ విద్యుత్ కార్యాలయము, హోల్‌సేల్ ఫ్లవర్ మార్కెట్ మరియు హోల్‌సేల్ వెజిటబుల్ మార్కెట్టు స్థలముగా వున్న ఎకర.4.85 స్థలములో బహుళ అంతస్తుల భవనము మరియు పచ్చదనముతో కూడిన రహదారులు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం

వారు ఆమోదించిన జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను G.O.Ms. No.674 MA, dt.29-12-2006 నందు భూ వినియోగమును ఈ క్రింది విధముగా మార్పు చేయవలసి వున్నది.

| వరుస నెం. | సర్వే నెం. | స్థల విస్తీర్ణం | యాజ మాన్యం | ప్రస్తుతము ప్రతిపాదిత నిర్మాణము | జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను ప్రకారం భూ వినియోగము | | అవసరమైన భూ వినియోగ మార్పిడి |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | భూ వినియోగము | విస్తీర్ణము (ఎకరములలో) | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | W-7, B-9, NTS No.285/ A1 Part | 1.435 | Elec. | Exhibition hall part Retail Mail-1 Part | Public & Semi Public | 0.80 | Mixed land use |
| 2 | W-7, B-9, NTS No.285/ B Part | 1.211 | Elec. | Green route, Green Bridge & Greenery, Greenery | Public & Semi Public | 1.97 | Mixed land use |
| 3 | W-7, B-9. NTS No.285/ A2 Part | 0.124 | Elec. | | | | |
| | Total | 2.77 | | | | 2.77 | |
| 4 | W-7, B-9, NTS No.285/ A2 Part | 0.68 | VMC | Office Building-2 with GF+2 High street Retail | Public & Semi Public | 0.35 | Mixed land use |
| | | | | Greenery | Public & Semi Public | 0.33 | Mixed land use |
| 5 | W-7, B-9, NTS No.284/ Part | 1.40 | PWD | Green route, Green Bridge & Greenery | Recre-ational use | 1.40 | -- |
| | **Total** | **4.85** | | | | **4.85** | |

పై పట్టికలో చూపిన ప్రతిపాదిత స్థలములో పబ్లిక్ మరియు సెమీ-పబ్లిక్ భూ వినియోగములో వున్న స్థలములో ఎకర.3.45 సెంట్లు స్థలమును మిశ్రమ భూ వినియోగముగా భూ వినియోగ మార్పిడి చేయు అంశముపై మరియు ప్రత్యేక జోనింగ్ రెగ్యులేషన్స్ / భవన నిర్మాణ నిబంధనలపై అవసరమైన మార్పుల కొరకు తదుపరి చర్యలు తీసుకొను నిమిత్తము AP CRDA మరియు పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ వారికి పంపుటకు విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ వారు తగు నిర్ణయము తీసుకొనవలసియున్నది.

కావున పై అంశమును ఆమోదించుటకు గౌరవ కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.

(Rc.G1-118246/2017)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ది.15-09-2017 శుక్రవారము ఉదయము గం.10.30 ని.లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

### సభ్యుల హాజరు

1. శ్రీ కోనేరు శ్రీధర్,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ గోగుల వెంకట రమణా రావు,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీమతి పిన్నమనేని శివరంజని.
4. శ్రీమతి దేవినేని అపర్ణ
5. శ్రీ బొప్పన భవకుమార్
6. శ్రీమతి దాసరి మల్లేశ్వరి
7. శ్రీమతి షేక్ సహేరా బాను
8. శ్రీమతి దోమకొండ జ్యోతి
9. శ్రీ జాస్తి సాంబశివరావు
10. శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్
11. శ్రీమతి వీరంకి కృష్ణ కుమారి
12. శ్రీమతి కొత్త రమాదేవి
13. శ్రీ చెన్నుపాటి గాంధీ
14. శ్రీ కావటి దామోదర రావు
15. శ్రీ మద్దా శివ శంకర్
16. శ్రీమతి చోడిశెట్టి సుజాత
17. శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి
18. శ్రీమతి వీరమాచినేని లలిత
19. శ్రీమతి కోసూరు శైలజ
20. శ్రీ నెలిబండ్ల బాలస్వామి
21. శ్రీ పల్లెం రవికుమార్
22. శ్రీ చందన సురేష్
23. శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు.
24. శ్రీ గుండారపు హరిబాబు
25. శ్రీ షేక్ హబీబుల్లా
26. శ్రీ యేదుపాటి రామయ్య
27. శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి
28. శ్రీమతి గుర్రం కనకదుర్గ
29. శ్రీమతి నాగోతి నాగమణి
30. శ్రీమతి కొరికాని అనురాధ
31. శ్రీ వెణుతురుమిల్లి హరనాధ స్వామి
32. శ్రీమతి సుకాషి సరిత
33. శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ
34. శ్రీమతి షేక్ బీ జాన్‌బి
35. శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
36. శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
37. శ్రీ ఉత్తమ్‌చంద్ భండారీ
38. శ్రీమతి పైడిమాల సుభాషిణి
39. శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
40. శ్రీమతి కొండపల్లి అనసూయ
41. శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్
42. శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
43. శ్రీ గండూరి మహేష్
44. శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
45. శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి
46. శ్రీ బుల్లా విజయ కుమార్
47. శ్రీమతి కోటిబోయిన దుర్గా భవాని
48. శ్రీమతి ఎరుబోతు శ్రావణి
49. శ్రీమతి పిరియా జగదాంబ
50. శ్రీమతి బుగత ఉమామహేశ్వరి
51. శ్రీమతి అవుతు శ్రీ శైలజ

కో- ఆప్టెడ్ సభ్యులు :

1. శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి
2. శ్రీ మహ్మద్ ఫాతుల్లా
3. శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి
4. శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి
5. శ్రీ కోలపల్లి గణేష్

ఎక్స్-అఫిషియో సభ్యులు :

1. శ్రీ బొడ్డు నాగేశ్వర రావు, ఎం.ఎల్.సి.,

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

**సంతాప తీర్మానము :**

శ్రీమతి పొట్నూరి స్వరాజ్యం, మాజీ కార్పొరేటర్ గారు 1995 నుండి 2000 వరకు 5వ డివిజన్ కార్పోరేటరుగా వారి సేవలనందించి, ది.11-08-2017న పరమపదించినారు. వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.

| | |
|---|---|
| 1/155 | ధృవీకరించడమైనది. |
| 2/156 | ప్రశ్నలు - జవాబులు. |
| 3/157, 4/158, 5/159, 6/160 | ఒరిజనల్ లీజుదారులకు 33 1/3 శాతము పెంచుతూ రెన్యూవల్ చేయుటకు అగ్రిమెంటు రిజిస్ట్రేషన్ చేయుటకు ఆమోదించడమైనది. సబ్-లీజుదారులను గుర్తించి ప్రస్తుత మార్కెట్టు వాల్యూ ననుసరించి 5 సంవత్సరములు అద్దె గుడ్‌విల్ క్రింద మరియు 6 నెలల అద్దె సెక్యూరిటీ డిపాజిట్టు క్రింద కట్టించుకొని పేరు మార్పు చేయుటకు ఆమోదించి అగ్రిమెంటు రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 7/161 | వాయిదా వేయడమైనది. |
| 8/162 | ఆమోదించడమైనది.<br>1) పై తీర్మానమునకు వ్యతిరేకంగా శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, వై.యస్.ఆర్.సి.పి., ఫ్లోర్ లీడర్ గారు తమ అసమ్మతిని "డిసెంట్ నోట్" ద్వారా తెలియపర్చినారు.<br><br>2) పై తీర్మానమునకు వ్యతిరేకంగా శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం.) సభ్యురాలు తమ అసమ్మతిని "డిసెంట్ నోట్" ద్వారా తెలియపరచినారు. |
| 9/163 | ఆమోదించడమైనది. |
| 10/164 | ఆమోదించడమైనది. |
| 11/165 | ఆమోదించడమైనది.<br>1) పై తీర్మానమునకు వ్యతిరేకంగా శ్రీ ఉత్తమ్‌చంద్ భండారి, బి.జె.పి. సభ్యులు తమ అసమ్మతిని "డిసెంట్ నోట్" ద్వారా తెలియపరచినారు.<br><br>2) పై తీర్మానమునకు వ్యతిరేకంగా శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం.) సభ్యురాలు తమ అసమ్మతిని "డిసెంట్ నోట్" ద్వారా తెలియపరచినారు. |
| 12/166 | ఆమోదించడమైనది. |
| 13/167 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 14/168<br>38/192 | అమృత్ పథకములో చేర్చి తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 15/169 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 16/170 | ఆమోదించడమైనది. ది.01-01-2018 నుండి ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్ వాడకం పూర్తిగా నిషేధించడమైనది. ఆ ప్రకారము తగిన చర్యలు చేపట్టవలసినదిగా ఆఫీసు వారిని కోరడమైనది. |
| 17/171 | ఆమోదించడమైనది. |
| 18/172<br>33/187 | ఆమోదిస్తూ తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 19/173 | ఆమోదించడమైనది. |
| 20/174 | ఆమోదించడమైనది. |
| 21/175 | ఆమోదించడమైనది. |
| 22/176 | ఆమోదించడమైనది. |
| 23/177 | ప్రతిపాదన తిరస్కరించడమైనది. |
| 24/178 | ఆమోదించడమైనది. |
| 25/179 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 26/180 | ఆమోదించడమైనది. |
| 27/181 | ఆమోదించడమైనది. |
| 28/182 | ఆమోదించడమైనది. |
| 29/183 | కమీషనరు గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 30/184<br>34/188 | అర్హత కలిగిన వారందరికీ ఇళ్లు కేటాయించడము జరుగుతుందని తెలియచేయడమైనది. |
| 31/185 | ఆఫీసు వారిని వెంటనే తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 32/186 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 35/189 | చంద్రన్న భీమా జరుగుచున్నందున ప్రతిపాదన అవసరము లేదు. |
| 36/190 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 37/191 | ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 39/193 | అధికారులు తగు చర్యలు చేపట్టడము జరిగినది. |
| 40/194 | ఆమోదించడమైనది. |
| 41/195 | ఆమోదించడమైనది. |
| 42/196 | ఆమోదించడమైనది. |
| 43/197 | ఆమోదించడమైనది.<br>పై తీర్మానమునకు వ్యతిరేకంగా శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం.) సభ్యురాలు తమ అసమ్మతిని "డీసెంట్ నోట్" ద్వారా తెలియపరచినారు. |
| 44/198 | ఆమోదించడమైనది.<br>పై తీర్మానమునకు వ్యతిరేకంగా శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం.) సభ్యురాలు తమ అసమ్మతిని "డీసెంట్ నోట్" ద్వారా తెలియపరచినారు. |
| 45/199 | ఆమోదించడమైనది.<br>పై తీర్మానమునకు వ్యతిరేకంగా శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం.) సభ్యురాలు తమ అసమ్మతిని "డీసెంట్ నోట్" ద్వారా తెలియపరచినారు. |
| 46/200 | ఆమోదించడమైనది.<br>పై తీర్మానమునకు వ్యతిరేకంగా శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం.) సభ్యురాలు తమ అసమ్మతిని "డీసెంట్ నోట్" ద్వారా తెలియపరచినారు. |
| 47/201 | ఆమోదించడమైనది.<br>పై తీర్మానమునకు వ్యతిరేకంగా శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం.) సభ్యురాలు తమ అసమ్మతిని "డీసెంట్ నోట్" ద్వారా తెలియపరచినారు. |
| 48/202 | ఆమోదించడమైనది.<br>పై తీర్మానమునకు వ్యతిరేకంగా శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం.) సభ్యురాలు తమ అసమ్మతిని "డీసెంట్ నోట్" ద్వారా తెలియపరచినారు. |
| 49/203 | ఆమోదించడమైనది.<br>పై తీర్మానమునకు వ్యతిరేకంగా శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం.) సభ్యురాలు తమ అసమ్మతిని "డీసెంట్ నోట్" ద్వారా తెలియపరచినారు. |
| 50/204 | రికార్డు చేయడమైనది. |
| 51/205 | రికార్డు చేయడమైనది. |
| 52/206 | ఆమోదించడమైనది. |
| 53/207 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 54/208 | ఆమోదించడమైనది.<br>పై తీర్మానమునకు వ్యతిరేకంగా శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ. (ఎం.) సభ్యురాలు తమ అసమ్మతిని "డిసెంట్ నోట్" ద్వారా తెలియపరచినారు. |

**గౌరవ మేయర్ గారి ప్రకటనతో సాయంత్రం గం.4.30 ని.లకు సమావేశము ముగిసినది.**

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.